RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY   తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 58 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం, ఆగస్టు, 17, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 58 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday, August, 17, 2025 | PAGES : 8 RS : 4 /- |



### యువతకు వల వేసిన
## బీహార్ సీఎం

**- కోటి ఉద్యోగాల ఆశ చూపెడుతూ ప్రకటన**
**- మరోమారు అధికారమే లక్ష్యంగా కొత్త ఎత్తుగడ**

పాట్నా : బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పా టు చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటిం చారు. తాజాగా ఆయన శనివారం బీహార్ లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు.




### అలాస్కా వేదికగా
### అగ్రదేశాల
## భేటీ

**- సరదాగా మాట్లాడుకున్న ట్రంప్, పుతిన్**
**- సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్**

వాషింగ్టన్, : ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు.




### రేవంత్‌రెడ్డికి సవాల్‌గా
## జూబ్లీహిల్స్

**- బిసి రిజర్వేషన్లతో పాటు...స్థానిక ఎన్నికలు**
**- గెలుపు కోసం బిఆర్ఎస్, బిజెపిల వ్యూహాలు**

హైదరాబాద్,తెలంగాణ దిశ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వం టి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమ యం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటు ంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మం త్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉ ంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీ నాక్ష నటరాజన్ పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతం గా సమీక్షలు, పాదయా త్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక లో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది.



### తెలంగాణకు భారీ
## వర్ష సూచన

**- వర్షలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు**
**- ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు**
**- సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం**


**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తు న్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగు లు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులువర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు.



### భారీ వర్షాలతో ప్రభుత్వం
## అప్రమత్తం

**- ఎన్ డి ఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలి**
**- ఎప్పటికప్పుడు జలాశయాలను అధికారులు పరిశీలిస్తూ ఉండాలి**
**- భారీ వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ ఆగస్టు 16,తెలంగాణ దిశ :** వర్షాల ప్రభావం ఎక్కువుగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలు సిద్ధంగా ఉంచాలని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్ డిఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరిం చాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో సిఎం మాట్లాడారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలిచ్చారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సూచించారు.




### సరోగసి పేరుతో
## శిశు విక్రయాలు


**- పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ**
**- డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు– పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ– సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు.



### జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే
## మొగ్గు..!

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబో తోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణిం చారు. దీంతో అక్కడ ఉ ప ఎన్నిక అనివార్యమైంది. గతేడాది కూడా కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది. ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకో వాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోం ది. ఈ నేపథ్యంలో తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి.



**- నేరుగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆరోపణలు..**
**- బిల్లుల చెల్లింపులలో వివక్ష చూపుతున్నారంటూ ఆరోపణ...!**
**- పదవులు మీకే..పైసలు మీకేనా...అంటూ నిష్టూరం..!**

### డోస్ పెంచిన..
## రాజగోపాల్ రెడ్డి

మునుగోడు,తెలంగాణ దిశ : ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దూకుడు పెంచా రు. ఈ సారి నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ పై ఆరోపణలు గుప్పించా రు. పదవులు తీసుకోండి.. కానీ పనులు చేసిన కాంట్రాక్టర్లకు పైసలు ఇవ్వండి.. మా మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దంటూ వ్యాఖ్యానించారు. నిన్న ఉదయం క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పరోక్షంగా రాజగోపాల్ పై సిఎం విమర్శలు చేసిన విషయం తెలిసిందే. రాజకీయాల్లో పదిమంది పోటీ పడినా.. కుర్చీ ఒక్కరికే దక్కుతుందని.. అది అన్నదమ్ములైనా.. ఇంకెవరైనా.. అంటూ కోమటిరెడ్డి బ్రదర్స్ ను ఉద్దేశించి సీఎం కామెంట్స్ చేశారు. ఆ తర్వాత మునుగోడులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి.. నేరుగా ముఖ్యమంత్రి పై విమర్శలు చేశారు. ఇంతకుముందు సీఎం పేరు ఎత్తకుండా విమర్శలు చేసిన రాజగోపాల్...ఈ సారి నేరుగా సీఎం పేరు చెప్పి మరీ విమర్శలు చేయడం.. అధికార పార్టీ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది..

# ఎఐయుకెఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 16, (తెలంగాణ దిశ)** :అఖిల భారత ఐక్య రైతు సంఘం మహాసభలు ఈ నెల 25, 26 తేదీలలో మహబూబాబాద్ నగరంలో జరగనున్నాయి. ఇందులో భాగంగా శనివారం భద్రాచలం పట్టణంలో డివికె భవనంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఎఐయుకెఎస్) ప్రథమ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు దాసరి సాయన్న మాట్లాడుతూ మహాసభలకు దేశంలో ఉన్న ప్రముఖ రైతు సంఘాల నాయకులు, ప్రముఖులు, మేధావులు హాజరవుతారని తెలిపారు. 25వ తేదీ రోజు మధ్యాహ్నం 12 గంటలకు రైతు మహా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సభకు రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో రైతుల బాధలు కష్టాల్ని చర్చించి వారి యొక్క డిమాండ్ల పరిష్కారానికి పోరాట రూపకల్పన చేస్తామన్నారు. ఇందుకు ఈ మహాసభ వేదిక కాబోతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో చేయలేదని వారు మండి పడ్డారు. రైతులకు గిట్టుబాటు ధర రుణమాఫీ, విత్తనాలు, పురుగు మందులు సబ్సిడీలతో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెర్టిలైజర్స్ షాపులు




వారు నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు వినియోగించడంపై భారమైన ధరలు వేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్న అగ్రికల్చర్ అధికారులు స్పందించే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీసుకున్న పురుగు మందుల కట్టలకు భారీగా వడ్డీ వేసి లక్షల్లో వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు రైతులు పడుతున్న కష్టాలను తెలుసుకొని ఫెర్టిలైజర్స్ షాపులు చేస్తున్న మోసాల మీద స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 26వ తేదీలో జరగనున్న రాష్ట్ర మహాసభలకు జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భాస్కర్ అన్న, కృష్ణవేణి, షకీరా, శివ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16, (తెలంగాణ దిశ)** :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ (జెఎన్ఎన్ యుఆర్ఎం)వాసులు సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదే విధంగా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు. అర్హులైన పేద ప్రజలందరికీ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులను మంజూరు చేస్తుందన్నారు. కాలనీ అభివృద్ధికి సాయి శక్తులకు కృషి చేస్తానని



హామీ ఇచ్చారు. అనంతరం 60 గజాలు లక్ష్మీ నగర్ లో ప్లాట్ నెం. 46 నుండి ప్లాట్ నెం. 584 వరకు, ఇందిరమ్మ కాలనీ లోని 81 బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 84 – బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు వాసులు నీటి సమస్య పరిష్కారం కోసం బోర్ వెల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి రెడ్డి బాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, రఫియ బేగమ్, ఎస్ సి సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, వెంకటేష్, రాజు, బాలరాజు, శ్రీనివాసు, షరీఫ్, నరసింహులు, సుధీర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానాల్లో ఖాళీలను భర్తీ చేయాలి : సిఐటియు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16, (తెలంగాణ దిశ)** : నిజాంపేట్ లోని రాజీవ్ గృహ కల్ప బస్తీ దావకనాలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. 2023లో బస్తీ దవఖానను నిర్మించారని, అప్పటి నుండి డాక్టర్, స్టాఫ్ నర్స్ తదితర సిబ్బంది లేకుండానే కింది స్థాయి ఉద్యోగులతో దవఖానను నిర్వహించడం దారుణమన్నారు. రాజీవ్ గృహకల్ప చుట్టు పక్కల వేలాది మంది నిరుపేదల నివసిస్తున్నారని, వారికి ప్రభుత్వ ప్రాథమిక వైద్యం కూడా కల్పించడానికి అధికారులకు చిత్తశుద్ధి లేకపోవడం దారుణమని సిఐటియు నేతలు విమర్శించారు. ప్రధానంగా వర్షాకాలం సీజన్ లో వైద్య సిబ్బంది అవసరం చాలా ఉంటుందని, కాబట్టి తక్షణమే వైద్య సిబ్బందిని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి పేదలకు ప్రభుత్వ వైద్యం అందించడానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో సిఐటియు నేతలు రాథోడ్ సంతోష్, ఎన్. బాలపీరు, ఎం. శంకర్, వీరన్న, బాలాజీ, శివ, నరేష్, నారాయణ స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో రూ. కోటి 50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు



**ఉప్పల్, ఆగస్టు 16, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో రూ. 58 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు ,రూ. 92 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు . ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ భరత్ నగర్ లోని అమృత్ రెడ్డి సంఘం ఏరి యాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఉప్పల్ డివిజన్‌లోని మిగత ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఓపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఈగా ఆంజనేయులు ముదిరాజ్, భూసం రఘునాథరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, బుర్ర ఈశ్వర్ గౌడ్,వేముల పరమేష్, నల్ల రాజిరెడ్డి, స్వర్ణాకర్, అన్నపురెడ్డి చంద్రారెడ్డి, శివ యాదవ్, బల్ల పరమేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్, రంగుల శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ కు ఉత్తమ సేవా పురస్కారం

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 16 (తెలంగాణ దిశ)** :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌కు చెందిన లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ కు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా సేవా పురస్కారాన్ని ప్రధానం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ పురస్కారాన్ని మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంలో హన్మంత్ రెడ్డి సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రతి ఒక్కరిలోనూసేవా భావం ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రగతిన గర్ 6వ డివిజన్ అధ్యక్షులు జెగ్గా మధుసూదన్ రెడ్డి, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి



సిఫారస్సు చేశారు. ఈ కార్యక్రమంలో లేక్ వ్యూ కాలనీ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు శాస్త్రి, కృష్ణారెడ్డి, వెంకట్, శ్రీకాంత్, నవీన్, సూర్య కళ్యాణ్, భవదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ అడ్మిషన్ లు ఇప్పిస్తానని మోసగించిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16, (తెలంగాణ దిశ)** :బీటెక్, డిగ్రీ కళాశాలలో సీట్లు ఇప్పిస్తానంటూ భారీగా డబ్బులు వసూలు చేసుకుని పరారైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నేతలు బాచుపల్లి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. బిజెపి దుండిగల్ మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాధితులు శనివారం పోలీస్ స్టేషన్‌లోఈ మేరకు ఫిర్యాదు చేశారు. సుమారు 150 మంది విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఒక్కొక్కరి వద్ద 50 వేల నుండి 2 లక్షల వరకు ఐరా ఎడ్యుకేషనల్ సర్వీస్ పేరుతో వసూలు చేసి రాజు అనే వ్యక్తి పలువురిని మోసగించినట్లు వారు తెలిపారు.


ఈ విషయమై గత నెల 23న బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, అనంతరం ఆగస్టు 4న రెండవసారి ఫిర్యాదు చేశామని, పోలీసుల వైపు నుండి సానుకూల ధోరణి కనిపించకపోవడంతో బాధితులు బిజెపి నాయకుడిని ఆశ్రయించి అతనితో కలిసి వచ్చి బాచుపల్లి పోలీసులకు మూడవ సారి శనివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఇవ్వగానే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు నిందితులను అరెస్టు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుండడం పట్ల పీసరి కృష్ణారెడ్డి బాచుపల్లి సిఐ వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. నిందితుడు రాజు




బాధితులు వికారాబాద్, మెదక్, నర్సాపూర్, జోగిపేట, హత్నూర, జహీరాబాద్ ఇతర గ్రామీణ ప్రాంతాల నుండి పలువురు నష్టపోయిన వారిలో ఉన్నారని వారు పోలీసులకు వివరించారు.

సీట్లు ఇప్పిస్తానని మోసం చేసి కోట్లాది రూపాయలు కొల్లగొట్టి పారిపోయిన రాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులు కోరారు. బాచుపల్లి పోలీసులు కలిసిన వారిలో ఫిర్యాదుదారులు సామల మహేందర్ రెడ్డి, వీరారెడ్డి, రాందాస్, ప్రభాకర్ జైపాల్, భరత్ గౌడ్, అనంతరెడ్డి, పలువురు బాధితులు ఉన్నారు.

# హెచ్ బి కాలనీ ఫేస్ టూ లో పొంగి పొర్లుతున్న డ్రైనేజీ



**హెచ్ బి కాలనీ, ఆగస్టు 16, (తెలంగాణ దిశ) :** గత నెల రోజులుగా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. హెచ్ బి కాలనీ ఫేస్ 2 పరిధిలోని ఎల్ఐజి 476, 477, 466 మరికొన్ని ఇండ్లలోకి వర్షాలు వచ్చినప్పుడు డ్రైనేజీ మ్యాన్ హెూళ్ళు నిండుకొని మురుగునీరు ఇండ్లలోకి రివర్స్ లో ప్రవహిస్తోంది. దీంతో కిచెన్, హాల్ తో పాటు మిగతా గదుల్లోకి కూడా నీరు మురుగునీరు నిండుకొని ఇంటిల్లిపాది దుర్భరమైన అవస్థలు పడుతున్నారు. మ్యాన్ హెూల్ నిండిన ప్రతిసారి జలమండలి అధికారులకు ఫిర్యాదు చేయడం వాళ్లు అప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం పరిపాటిగా మారింది. దీనికి శాశ్వత పరిష్కారం కోసం ఎంతో కాలంగా స్థానికులు మొరపెట్టుకుంటున్న పట్టించుకునే నాథుడు లేదు. వర్షాలు వస్తున్నాయంటే ఇక్కడి నివాసితులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. దీనిపై జలమ ండలి ఉన్నతాధికారులు శాశ్వత పరిష్కా రం దిశగా చర్యలు తీసుకోవా లని బాధితులు, హెచ్ బి కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు వెంకట చారి విజ్ఞప్తి చేసారు.



# సొసైటీ సభ్యుల మధ్య చిచ్చు పెడుతున్న వారికి తగిన బుద్ధి చెబుతాం : తాటి రామకృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 16, (తెలంగాణ దిశ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని చీమలపాడులో ఉన్న శ్రీ సిర్రాజు సొసైటీ ఇసుక ర్యాంపు సభ్యుల మధ్య కొంతమంది వ్యక్తులు ఆదివాసి సంఘం అని చెప్పి ఆదివాసి మహిళ సొసైటీ సభ్యుల మధ్య గొడవలు పెట్టిస్తున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి ‘తుడుం దెబ్బ” తెలంగాణ రాష్ట్ర సమితి భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు తాటి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అమాయక ఆదివాసి మహిళల మధ్య గొడవలు పెట్టు వారి ఆర్థిక స్థితి గతులను దెబ్బతీస్తూ వారిని అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆదివాసి సంఘం అని చెప్పుతూ మీటింగుల పేర్లతో డబ్బులు వసూలు చేస్తున్న ఈ ఆదివాసీ నాయకులను నమ్మొద్దన్నారు.



# శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి వెన్న, నెయ్యి, పాలు, పెరుగు, బెల్లం, అటుకులు, శనగపప్పు వంటి ప్రసాదాలను చేసి శ్రీకృష్ణుడికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.




శ్రీకృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారికి ఊంజల సేవ నిర్వహించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త మల్లారపు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

– (కీసర, తెలంగాణ దిశ)

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందించాలి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. శనివారం కాంగ్రెస్ ఉప్పల్ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి తదితరులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు.

– (ఉప్పల్, తెలంగాణ దిశ)



# రక్తదాతలు ప్రాణ దాతలతో సమానం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16, (తెలంగాణ దిశ):** భారత స్వాతంత్ర్య దినోత్సవన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతినగర్ లో శ్రీ అంజనీపుత్ర బ్లడ్ సెంటర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పీపుల్స్ హాస్పిటల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరం విజవంతమైంది. 40 మందికి పైగా రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని పీపుల్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రేణుకుట్ల శ్రీరాములు తెలిపారు. అన్నిదానాల్లో రక్త దానం ఎంతో గొప్పదని ఆయన అన్నారు. రక్త దానంవల్ల ఎంతో మందికి ప్రాణ దానం చేసిన వారిమౌతామని... రక్తదాతల సేవలు అభినందనీయమని రేణుకుట్ల శ్రీరాములు కొనియాడారు. అనంతరం రక్త దాతలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అంజనీపుత్ర బ్లడ్ సెంటర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పీపుల్స్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## గ్రేట్ అమెరికానా.. గ్రేవ్ అమెరికానా..?

మేక్ అమెరికా గ్రేట్ అగైన్‘ నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీగా ప్రతీకార సుంకాలు విధిస్తున్నారు. తమ దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవాలని చూస్తున్నారు. ఎవడేమైపోతే నాటకేంటి అనుకుంటూ.. మిత్ర దేశాలను శత్రువుగా మార్చుకుంటున్నారు. ఇప్పటికే భారత్, చైనా వంటి దేశాల నుంచి దిగుమతులపై 25 శాతం వరకు సుంకాలు విధించారు. అయితే, ఈ ధోరణి అమెరికా ఆర్థిక వ్యవస్థపై విపరీత పరిణామాలను కలిగించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సుంకాలు అమెరికా స్టాక్ మార్కెట్లను దెబ్బతీసిన దాఖలాలు ఇప్పటికే కనిపించాయి, దీర్ఘకాలంలో ఇవి ఆర్థిక సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉంది. 25 శాతం సుంకాలు విధించడం వల్ల దిగుమతి వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతాయి, దీని ఫలితంగా అమెరికాలో ద్రవ్యోల్బణం స్వల్పకాలంలో 2.4 శాతం, దీర్ఘకాలంలో 1.2 శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల సామాన్య అమెరికన్లపై ఏడాదికి సుమారు రూ. 2 లక్షల అదనపు ఖర్చును మోపుతుంది. దిగుమతులు తగ్గినప్పటికీ, అమెరికా సొంతంగా ఈ వస్తువులను ఉత్పత్తి చేయలేకపోతే, అధిక ధరలకు దిగుమతులు చేసుకోవడం తప్పనిసరి అవుతుంది. ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుంది, జేపీమోర్గాన్‌చేజ్ ఇన్‌స్టిట్యూట్ అంచనా ప్రకారం, ఈ సుంకాల వల్ల అమెరికా కంపెనీలపై సుమారు రూ. 7 లక్షల కోట్ల భారం పడవచ్చు. ఈ ఒత్తిడిని తట్టుకోవడానికి కంపెనీలు రెండు మార్గాలను ఎంచుకోవచ్చు. ఒకటి, వస్తువుల ధరలను పెంచడం.. రెండు, లాభాలను తగ్గించుకోవడం. ధరలు పెంచితే, వినియోగదారులపై భారం మరింత పెరుగుతుంది, లాభాలు తగ్గితే, కంపెనీల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటుంది. ఈ రెండు పరిస్థితులు అమెరికా ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావితం చూపుతాయి.ట్రంప్ సుంకాలకు ప్రతిగా ఇతర దేశాలు కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది అమెరికా ఎగుమతులను తగ్గించి, ఆర్థిక వ్యవస్థలో కీలక రంగాలను బలహీనపరుస్తుంది. నిపుణుల అంచనా ప్రకారం, అంతర్జాతీయ వాణిజ్యం 50 శాతం వరకు క్షీణించవచ్చు. అమెరికా ఎగుమతులు తగ్గడం వల్ల ఉపాధి అవకాశాలు, ఆర్థిక ఉత్పత్తి, మొత్తం జీడీపీపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. ఈ వాణిజ్య యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టవచ్చు. సుంకాల వల్ల జీడీపీ తగ్గడం, ద్రవ్యోల్బణం పెరగడం వల్ల అమెరికన్ డాలర్ విలువ బలహీనపడే అవకాశం ఉంది. కొందరు నిపుణులు డాలర్ విలువ 50 శాతం వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంలో బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) స్వంత వాణిజ్య కరెన్సీని అభివృద్ధి చేసే అవకాశం ఉంది, ఇది డాలర్‌ను ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా ఉన్న స్థానం నుంచి దిగజార్చవచ్చు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టం కలిగిస్తుంది. దీంతో గ్రేట్ అమెరికా కాస్త గ్రేవ్(శ్మశానం) అమెరికాగా మారే ప్రమాదం ఉంది అమెరికా అధ్యక్షుడు.. ప్రస్తుత అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తన అసహనం మరోసారి చూపించారు. భారత్‌పై ఇప్పటికే విధించిన 25 శాతం దిగుమతి సుంకాలను రెట్టింపు చేస్తూ.. వాటిని 50 శాతానికి పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటన భారత్‌కు ఆర్థికంగా భారీ షాక్‌గా మారనుంది.వైట్‌హౌస్‌కు చెందిన వర్గాల ప్రకారం.. రష్యా నుంచి భారత్ భారీగా చమురు దిగుమతి చేస్తోందన్న కారణంతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా విధించిన ఆంక్షలను పక్కనబెట్టి, భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందన్నదే ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు.భారతీయ ఉత్పత్తులపై 50 శాతం దిగుమతి సుంకం విధిస్తే.. టెక్స్‌టైల్, ఆటోపార్ట్స్, కెమికల్స్, స్టీల్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇప్పటికే అమెరికా మార్కెట్‌లో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సుంకం పెంపుతో భారత దిగుమతులు మరింత ధర పెరిగి, వినియోగదారులకు దూరమవుతాయి. ట్రంప్ నిర్ణయం అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంతో ఇప్పటికే ప్రపంచ వాణిజ్యంలో గందరగోళం నెలకొన్న సమయంలో, భారత్‌పై ఈ విధమైన ఆర్థిక ఒత్తిడిని పెంచడం ప్రస్తుత పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారికంగా భారత ప్రభుత్వం నుంచి స్పందన ఇంకా రాలేదు. అయితే గతంలో కూడా ఇలాంటి పరిస్థితుల్లో భారత్ సంయమనం పాటిస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరించిన సందర్భాలున్నాయి. తాజా నిర్ణయం నేపథ్యంలో కూడా కేంద్రం ఆర్థిక, విదేశాంగ శాఖలు తగిన చర్యలు తీసుకుంటాయని భావిస్తున్నారు.ట్రంప్ మరోసారి తన ‘అమెరికా ఫస్ట్’ విధానాన్ని పదిమార్లు బలంగా వెల్లడించారు. అయితే ప్రపంచ మిత్ర దేశాలతో సంబంధాలు పాడుచేయడం ఎంతవరకు సరైన విధానమో అనేది ప్రశ్నార్థకంగా మారింది. భారత్‌పై పెరిగిన ఈ సుంక భారం.. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు గండికొడతుందా? లేక భారత్ వ్యూహాత్మకంగా దీన్ని అధిగమిస్తుందా? అన్నది చూడాల్సి ఉంది.

# పండుగలు సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## శ్రీ గోపికృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు








**ఏఎస్ రావునగర్, ఆగస్టు 16, (తెలంగాణ దిశ):** మన సంప్రదాయ పండుగలు సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీకృష్ణ ఆలయంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోపికృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కృష్ణాష్టమి వేడుకలు సందర్భంగా ఆలయం నలుమూలలా పూలదండలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. భజనల్లో పాల్గొన్నారు. స్వామి కీర్తనలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ లాంటి ఉత్సవాలు భక్తి భావనను పెంచడమే కాకుండా, సామాజిక సౌభ్రాతృత్వానికి వేదికలు అవుతాయన్నారు.

యువత ఈ విలువలను కాపాడి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను, ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాముల యాదవ్, ఎంబి. కృష్ణ యాదవ్, జమ్మిగడ్డ గోపి కృష్ణ యాదవ సంఘం వ్యవస్థాపక సభ్యులు రమేష్ యాదవ్, తిరుమలయ్య యాదవ్, సలహాదారులు కనుక ప్రసాద్ యాదవ్, పరమేష్ యాదవ్, రాములు యాదవ్, కనకయ్య యాదవ్, అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, నర్సింహులు యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటయ్య యాదవ్, సంయుక్త కార్యదర్శులు కనకయ్య యాదవ్, అశోక్ యాదవ్, కోశాధికారి శివ శంకర్ కుమార్ యాదవ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నాగారంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## భక్తులలో అలరించిన శ్రీకృష్ణ శోభాయాత్ర







**నాగారం,ఆగస్టు 16 (తెలంగాణ దిశ):** నాగారం మున్సిపాలిటీ పరిధిలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సెరినిటి స్కూల్స్, అంబడి బాలగోకులం సంయుక్తాధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిఆర్ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో గణపతి పూజ, పుణ్యాహ వచనమ్, కలశారాధన వంటి కార్యక్రమాలు చేశారు. గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెరినిటి స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసేందుకు అన్ని పండుగలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వందలాదిమంది విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో కొలువుదీరారు. ప్రత్యేక పూజలు అనంతరం శ్రీకృష్ణ పరమాత్ముని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ శోభాయాత్రను కీసర సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్ప శ్రీనివాస్ రెడ్డి, శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, నాగారం జేపీసీ ప్రెసిడెంట్ జయ కుమార్, రవీందర్ రెడ్డి, సుబ్బారావు, రఘునాథ్ మీనన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16, (తెలంగాణ దిశ) :**శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పరిధిలోని పలు ప్రాంతాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, నిజాంపేట్ ఓల్డ్ విలేజ్ శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు ఆ భగవానుడి కృపతో ఎల్లవేళలా చల్లగా ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కృష్ణాష్టమి ప్రజలందరి జీవితాలలో ఆనందం చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ధనరాజ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ సర్పంచ్ ప్రమీల సాయిలు యాదవ్, శ్రీ శ్రీనివాస్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ కమిటీ సభ్యులు గోరంట్ల సురేష్, ప్రసాద్ రాయిది ( ఆది), సత్యనారాయణ, రవీందర్ బాబు,చౌదరి,సునీల్, విజయ్ చందు, నిజాంపేట్ ఓల్డ్ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ....



చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి కృష్ణ ఎన్ క్లేవ్ కు చెందిన శంకర్ గౌడ్ ఇల్లు శనివారం తెల్లవారుజామున షాట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం నుండి వచ్చే సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, రాఘవ రెడ్డి, శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, శ్రీశైలం,ప్రసాద్ రెడ్డి,వెంకట్, శంకర్ నాయక్, వేణు స్వామి, ఎల్లయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

- (చర్లపల్లి, తెలంగాణ దిశ)

# శిల్పరామంలో కృష్ణాష్టమి వేడుకలు




మాదాపూర్ లోని శిల్పారామంలో కృష్ణాష్టమి పండుగ పురస్కరించుకొని అభినయ వాణి నృత్య నికేతన్ గురువు బాల త్రిపురసుందరి శిష్య బృందం కూచిపూడి నృత్యప్రదర్శన ఎంతగానో అలరించింది. భారత దేశ హితాయ, గొల్లపల్లెలో, నారాయణతే, పరమ పురుషుడు, వెంకటరమణనే , ముద్దుగారే యశోద, తరంగం, నెమలి నృత్యం, శ్రీ గౌరిని, నవపరిణీతయూ అంశాలను కళాకారులూ కుమారి శ్రీసౌమ్య, వెంకట్ దీక్షితులు, శ్రీయ, కోమల్, అనురిత, ఐశ్వర్య, నేత్ర, సాయి నిత్య, హారిక, యజ్ఞ, ఉదయ్, సప్తగిరి అలేఖ్య, చైత్రహాసిని , సాయిచరణ్ లు ప్రదర్శించి మెప్పించారు. (శేరిలింగంపల్లి, తెలంగాణ దిశ)

## శ్రీ కృష్ణ-గోపిక అలంకరణలో ముస్తాబైన చిన్నారులు



శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా వాడవాడలా శ్రీ కృష్ణ-గోపిక అలంక రణలో చిన్నారులు ముస్తాబై అలరిం చారు. కాప్రాలోని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ నివాసంలో విఠల్ నాయక్ దంపతులు తమ చిన్నారులను శ్రీ కృష్ణ-గోపిక అలంకరణలో ముస్తాబు చేసి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- (కాప్రా, తెలంగాణ దిశ)

# ఉపాధి హామీ అమల్లోకి కొత్త రూల్!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమా లకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది. ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్ట్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు. నకిలీ హాజరు, తప్పుడు ఫోటోల అప్‌లోడ్ వంటి మోసాలను నివారించి వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత తీసుకురావడమే దీని ముఖ్య ఉద్దేశంమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డు కట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి. ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు చేస్తారు. లేకపోతే వేతనాలు నిలిపివేయబడతాయి. ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ విధానం ఆగస్టు 15 నుంచి అమలులోకి రానుంది. దీనిపై సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను తీసుకుంటే.. 4 లక్షలకు పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. చాలా గ్రామాల్లో ఒకరికి బదులు మరొకరు పనులకు వెళ్లి వేతనాలు పొందుతున్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైంది. ప్రజాప్రతినిధుల బంధువులు, క్షేత్ర సహాయకుల కుటుంబీకులు కూడా మస్టర్లలో తప్పుడు హాజరు నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టడానికి కేంద్రం ఔటీఓ యాప్‌ను తీసుకొచ్చినా.. కొందరు దానిని కూడా దుర్వినియోగం చేస్తున్నారు. సినీ సెలబ్రెటీలు, రాజకీయ నాయకుల ఫోటోలను అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారు. ఈ కొత్త వఐజఅ విధానం ద్వారా ఈ అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా వేతనాల చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత వస్తుందని, నిజమైన కూలీలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇక గతంలో విధుల నుంచి తొలగించబడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు (ఈం) తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించనుంది. వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు, వారిని తొలగించిన సర్క్యులర్‌ను రద్దు చేసి, తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశాలను పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇటీవల అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లలో ఆనందాన్ని నింపింది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## అదృష్టాన్ని తీసుకొస్తామని నట్టేట ముంచుతున్న కేటుగాళ్లు

**కొత్తూరు,తెలంగాణ దిశ :** ఈ మధ్యకాలంలో, పల్లెటూర్లలో కొత్త రకం మోసాలు పుట్టుకొస్తున్నాయి. అమాయక ప్రజల భయాన్ని, నమ్మకాలను ఆసరాగా తీసుకుని కొందరు మోసగాళ్ళు సులభంగా డబ్బులు సంపాదించాలని చూస్తున్నారు. ఊర్లలోని ఇళ్లకు నరదిష్టి, గ్రహ దోషాలు ఉన్నాయని చెప్పి, వాటిని తొలగిస్తామనే పేరుతో కొత్త మోసాలకు తెర తీస్తున్నారు. సరిగ్గా ఇలాగే, మండలం లోని ఎస్ బీ పల్లి గ్రామంలో ముగ్గురు మోసగాళ్లు అయ్యవార్లం అంటూ ఇంటింటికి వెళ్లి, మీ ఇంటికి నర దిష్టి తగిలింది, అందుకే ఇంట్లో గొడవలు, ఆర్థిక సమస్యలు వస్తున్నాయని నమ్మబలికారు. అంతేకాకుండా, మీకున్న సమస్యలన్నిటికీ తాము పరిష్కారం చూపుతామని రూ.7500 ఇస్తే మీ పేరు మీద కొన్ని పూజలు చేసి, అదృష్టాన్ని తీసుకొస్తామని మాయమాటలు చెప్పారు. వారి మోసపూరిత మాటలను గ్రహించిన కొందరు గ్రామ యువకులు వారిని గట్టిగా ప్రశ్నించారు. దీంతో గ్రామం నుంచి సిద్ధాపూర్ వైపు పరారయ్యారు. ఇలాంటి మోసగాళ్లను నమ్మి ప్రజలు తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారని.. ఈ ఘటనలు మన గ్రామీణ సమాజంలో ప్రజల అమాయకత్వాన్ని ఎంతగా దుర్వినియోగం చేస్తున్నాయో చూపిస్తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించాలని, ఎవరైనా ఇలా వచ్చి మాయమాటలు చెప్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. నరదిష్టి, గ్రహదోషాల పేరుతో డబ్బులు వసూలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఈ విషయంలో ప్రజలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేకపోతే ఇలాంటి మోసాలు మరింత పెరిగి, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అంటున్నారు.

# రాజీవ్ స్వగృహ వేలం రూ.100 కోట్లు!



హైదరాబాద్, : సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల. దీనిని నెరవేర్చుకోవడానికి చాలా మంది తమ సంపాదనలో సేవింగ్స్ చేసుకుంటున్నారు. ప్రతీ నెల 30 శాతం వరకు డబ్బులను ఆదా చేసుకొని.. ప్లాట్ లేదా ఇండిపెండెంట్ హౌస్‌లను కొనుగోలు చేస్తుంటారు. ఇలా వారి సొంతింటి కలను సాకారం చేసుకుంటారు. అయితే ప్రభుత్వం కొన్ని ప్లాట్లను తక్కువ ధరలకు వేలం వేసి విక్రయిస్తున్నారు. దీనిలో వాటిని కొనుగోలు చేసేందుకు పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. దీనిలో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ స్వగృహ ప్లాట్లకు వేలం వేయగా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి కల సొంత ఇల్లు. దీనిని నిజం చేసుకోవడానికి చాలామంది తమ కష్టార్జితంలో కొంత భాగాన్ని పొదుపు చేస్తూ ఉంటారు. సాధారణం గా.. వేతనం పొందే వ్యక్తులు నెలవారీ ఆదాయంలో 30 శాతం వరకు ఆదా చేసి.. ఆ తర్వాత స్థలం లేదా ఇంటిని కొనుగోలు చేస్తుంటారు. ఇదిలా ఉంటే.. ఇల్లు కొనుగోలు చేసే వారికి అదనంగా ప్రభుత్వం తక్కువ ధరలకే ప్లాట్లను వేలం వేయడం వంటి కార్యక్రమాలు ఎంతో సహాయంగా నిలుస్తున్నాయి. తెలంగా ణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని రాజీవ్ స్వగృహ పథకం ద్వారా వేలం వేసిన ప్లాట్లకు తాజాగా భారీ స్పందన లభించింది. ఈ వేలంలో సుమారు రూ. 100 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూ ర్‌పల్లిలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ విషయాన్ని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. మేడ్చల్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ విలువ అంచనాలకు మించి పెరిగిందడంలో ఈ వేలం మరోసారి రుజువు చేసింది. మంగళవారం జరిగిన బహిరంగ వేలంపాటలో మొత్తం 68 ప్లాట్లకు గాను.. తొలి రోజు 50 ప్లాట్లకు వేలం నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేలంపాటలో గరిష్టంగా చదరపు గజం ధర రూ. 46,500 పలికినట్లు గౌతం తెలిపారు. వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ. 100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు. సుమారు 119 మంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. సగటున ప్రతీ ఒక్క ప్లాట్‌కు 30 మందికి పైగా పోటీ పడ్డారంటే.. వీటికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా.. ఈ ప్లాట్లు ఔటర్ రింగ్ రోడ్డుకు(ఓఆర్ఆర్) అతి సమీపంలో ఉండటం కూడా ఈ భారీ డిమాండ్‌కు ఒక కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నిపుణులు చెబుతున్నారు. వేలంలో విక్రయించబడని ఈ ప్లాట్లు 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి. వీటిలో కార్నర్ ప్లాట్‌కు రూ. 30,000.. మిడిల్, ఇతర ప్లాట్లకు రూ. 27,000 కనీస ధరగా నిర్ణయించారు. ఈప్రభుత్వం ఈ రకమైన వేలం ప్రక్రియను చేపట్టడం వల్ల ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆదాయం వస్తుంది. మరోవైపు.. రియల్ ఎస్టేట్ వ్యాపార మార్కెట్‌లో పెరుగుతున్న ధరల నేపథ్యంలో.. ప్రభుత్వం తక్కువ ధరలకే ఈ ప్లాట్లను వేలం వేయడం వల్ల సామాన్య ప్రజలకు కూడా సొంతింటి కలను నిజం చేసుకునే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా.. అభివృద్ధి చెందుతున్న నగరాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడం.. మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో ఇటువంటి వేలం పాటలు విజయవంతమవుతున్నాయి. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల ప్రాంతాలు, ముఖ్యంగా మేడ్చల్, శంషాబాద్, నార్సింగి, కీసర వంటి ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

# 1100 కిలోమీటర్ల కొత్త రహదారులు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్రరోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్)15 కొత్త జాతీయ రహదా రులను నిర్మించనుంది. మొత్తం 1,123 కిలోమీటర్ల పొడవు గల ఈ ప్రాజెక్టులకు రూ.33 వేల కోట్లు ఖర్చు కానుంది. రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారుల నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు ఊతమిస్తుంది. తెలం గాణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రహదారులు కీలకం కాగా.. తెలంగాణలో కొత్తగా 15 జాతీయ ర హదారులు నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) భారీ ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 కొత్త ఎన్‌హెచ్ ప్రాజెక్టులను చేపట్టనుంది. వీటిలో 12 పనులకు ఇప్పటికే డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కన్సల్టెన్సీ కోసం బిడ్‌లను ఆహ్వానిం చింది. మిగిలిన మూడు పనులకు త్వరలో బిడ్‌లు పిలవనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం పొడవు 1,123 కిలోమీటర్లు కాగా.. ప్రాథమిక అంచనాల ప్రకారం దీనికి రూ.33 వేల కోట్లు ఖర్చు అవుతుంది. కన్సల్టెన్సీ నివేదికలు వచ్చిన తర్వాత త్వరలోనే పనులు ప్రారంభించి, రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పుంజుకోనుంది. ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. కొత్త పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ కల్పన కూడా జరగనుంది. రహదారుల నెట్‌వర్క్ గణనీయంగా మెరుగుపడి, ప్రజలకు ప్రయాణాలు మరింత సురక్షితంగా, వేగంగా మారతాయి.

ముఖ్యమైన ప్రాజెక్టుల వివరాలు: నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ (ఎన్‌హెచ్-63): నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ సెక్షన్‌లో రోడ్డు పనులు, బ్రిడ్జిల నిర్మాణం, బోధన్-నిజామాబాద్ సెక్షన్‌ను విస్తరించి వంతెనలు ఏర్పాటు. జడ్చర్ల-కోదాడ (ఎన్‌హెచ్-167): జడ్చర్ల నుంచి కోదాడ వరకు నాలుగు వరుసల రహదారిగా నిర్మాణం, మహబూబ్‌నగర్ బైపాస్ రహదారి. హైదరాబాద్-మెదక్ (ఎన్‌హెచ్-765డీ): హైదరాబాద్ ఓఆర్ఆర్-మెదక్ మధ్య నాలుగు లేన్ల రహదారి, మెదక్ బైపాస్ నిర్మాణం. నకిరేకల్-తానంచర్ల (ఎన్‌హెచ్-365): నకిరేకల్- తానంచర్ల సెక్షన్‌లోరహదారి, బ్రిడ్జి నిర్మాణం, సూర్యాపేట-జనగామ మధ్య నాలుగువరుసల రహదారి, ఖమ్మం-సత్తుపల్లి మధ్య రహదారి. రుద్రంపూర్-భద్రాచలం (ఎన్‌హెచ్-30): రుద్రంపూర్-భద్రాచలం మధ్య నాలుగు వరుసల రహదారి, కొత్తగూడెం, పాల్వంచ బైపాస్‌ల నిర్మాణం. మన్నెగూడ-రావులపల్లి (ఎన్‌హెచ్-163): మన్నెగూడ-రావులపల్లి మధ్య నాలుగు వరుసల రహదారి, హైదరాబాద్-భూపాలపట్నం మధ్య రహదారుల ఉన్నతీకరణ, వంతెనల నిర్మాణం. కల్యాణ్-నిర్మల్ (ఎన్‌హెచ్-61): కల్యాణ్-నిర్మల్ సెక్షన్‌లో నాలుగు వరుసల రహదారి. పరకాల-భూపాలపల్లి (ఎన్‌హెచ్-353సీ): పరకాల, భూపాలపల్లి బైపాస్ రహదారుల నిర్మాణం. ఖమ్మం-వరంగల్ (ఎన్‌హెచ్-563): ఖమ్మం నుంచి వరంగల్ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణం

# కోనసీమలో కేంద్రీయ విద్యాలయానికి నిధులు..!

**రాజమండ్రి,తెలంగాణ దిశ :** పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారిలో చాలా మందిలో తమ పిల్లలు కేంద్రీయ విద్యాలయంలో చదివించాలని ఉంటుంది. ఎందుకంటే అక్కడ సీబీఎస్ఈ కరికులమ్ ఉంటుంది కాబట్టి. ప్రాథమిక విద్యలో కేంద్రీయ విద్యాలయానికి ఉన్న విలువ అటువంటిది. అయితే కేంద్రీయ విద్యాలయాలు చాలా పరిమితంగా ఉండడంతో చాలా మందితల్లిదండ్రులు సీబీఎస్ఈ సిలబస్‌పై ఉన్న మక్కువతో తమ శక్తికి మించి ఈ సిలబస్ ఆఫర్ చేస్తోన్న ప్రయివేటు విద్యాసంస్థల ను ఆశ్రయించే పరిస్థితి ఉంటుంది. అయితే ఇలా ఆకాంక్షించే వారి కో గుడ్‌న్యూస్ ఇది. కేంద్రీయ విద్యాలయం ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. అల్లవరం మండలం ఓడలరేవు సముద్రతీర ప్రాంతంలో 7.50 ఎకరా ల భూమిలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయగా భవన, మౌలిక సదుపాయాల కల్పన కోసం 7.50ఎకరాల భూమిని పరిశీలన చేశారు అధికారులు. అయితే ఇప్పుడు తాజాగా భూ సేకరణ నిమిత్తం రూ.3.30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడంపై కోనసీమ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాజమం డ్రిలో కేంద్రీయ విద్యాలయ ఉండగా అది ఓఎన్జీసీ సహకారంతో కొనసాగుతోంది. అయితే ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మరొకటి మంజూరు కాగా ఇది రెండో కేంద్రీయ విద్యాలయం. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు సాగర తీరం సమీపంలో ఈ కేంద్రీయ విద్యాలయాన్ని నిర్మించేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధూర్ చొరవతో భూ సేకరణ నిమిత్తం నిధులు మంజూరు కాగా దీనికి కృషిచేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎంపీ హరీష్ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలంలోని వడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి మార్గం సుగమం అవ్వడంతో ముఖ్యంగా ఈ ప్రాంత విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా కోనసీమ వాసులు ఎదురుచూస్తోండగా ఈప్రాంతంలో ముఖ్యంగా వ్యవసాయ, మత్స్యకార కుటుంబాలు, కార్మిక కుటుంబాల్లోని పిల్లలతో పాటు ఇతర ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు స్థానికంగా ఉన్నతమైన సీబీఎస్ఈ విద్యను అందించే అవకాశం కలగడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీబీఎస్ఈ కోర్సను తమ పిల్లల్ని చదివించేందుకు నిరుపేదలు, మధ్యతరగతి వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసంఓడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపి హరీష్ బాలయోగి తెలిపారు.

# ఆదివాసుల హక్కులు, సంస్కృతి, మనుగడకు పోరాటం..

ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లో సుమారు 40 కోట్ల మంది ఆదివాసులు జీవిస్తున్నారు. భారత దేశంలో 705 ఆదివాసీ తెగల్లో సుమారు 10 కోట్ల మంది జీవిస్తున్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఆదివాసుల రాజ్యాంగ హక్కులను గుర్తించడానికి నిరాకరిస్తున్నది. అడవులపై ఆదివాసులు సాధించిన హక్కులను తొలగించి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రవేశం కల్పిస్తున్నది. ప్రపంచ ఆదివాసుల అస్తిత్వాన్ని రక్షించాలంటే వారికి రాజ్యాంగ పరమైన హక్కులు వుండాలి. అడవిపై పూర్తి హక్కులు వుండాలి. వీటితో పాటుగా వారి భాష, సంస్కృతి రక్షణకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేదిక మీద నినదించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జీవో నంబర్ 3 ప్రాధాన్యత: భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు అడవులు, భూములపై అధికారాలు కల్పించింది. షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 30,32,34 ప్రకారం ఎంఎల్ఏ, ఎంపీ స్థానాలు, పీసా చట్టం ప్రకారం సర్పంచ్, ఎంపిపి స్థానాలలో ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించింది. రాజ్యాంగం కల్పించిన హక్కులకు అనుగుణంగా ఆదివాసీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. జీవో నెం.3 స్థానంలో ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి. కోర్టుల జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో జీవో సంబర్ 3 చట్టబద్ధత ఉండగా 19 శాఖల్లో 36 రకాల ఉద్యోగాలు ఆదివాసీలకు హక్కుగా పొందేవారు. 2020లో సుప్రీంకోర్టు జీవో నంబర్ 3 రద్దు చెయ్యడంతో ఏజెన్సీలో హక్కుగా పొందే ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయి. జీవో నంబర్ 3 చట్టబద్ధత ఉండగా ఏజెన్సీ ప్రాంతాల్లో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పేరుతో వందలాది పోస్టులు ఆదివాసీయేతరులు లబ్ధి పొందారు. జీవో నంబర్ 3 రద్దు అనంతర కాలంలో సచివాలయం, మెడికల్, విద్యాశాఖ, ఐసిడిఎస్, ఏకలవ్య స్కూలు, పాడేరు మెడికల్ కాలేజీ పోస్టుల నియామకంలో ఆదివాసులకు 6 శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాసులు వందలాది ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్లో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాలకు తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్ర ఏజెన్సీ ఐటిడిఏ పరిధిలో 766 ఉపాధ్యాయ పోస్టులు నోటిఫై చేస్తే ఆదివాసీలకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే. ఆదివాసీ ప్రాంతాల్లో 94 శాతం నివాసం ఉన్న ఆదివాసులకు 6 శాతం పోస్టులు, నివాసం ఉన్న గిరిజనేతరులకు మాత్రం 94 శాతం పోస్టులు దక్కడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ, ఇతర ఆదివాసీ సంఘాల పోరాటంతో సిఎంఓ కార్యాలయంతో చర్చల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ రివ్యూ సమావేశం అనంతరం ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేశారు. రంపచోడవరం, పార్వతీపురం మన్యం, పాడేరు ఐటిడిఎలో జీవో నంబర్ 3 చట్టబద్ధతపై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో ఎజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం మాత్రం జీవో నంబర్ 3 చట్టబద్ధతకు మూడు ఆప్షన్లను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదివాసీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగం కల్పిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని మిగతా ఆప్షన్లైన యాభై, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ల అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీ ప్రకారం 100 శాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన



చేస్తూ%ొ%మరోవైపు మెగా డిఎస్సీలో ఆదివాసులకు 6 శాతం రిజర్వేషన్ అమలుకు పూనుకుని ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. మెగా డిఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులు మినహాయించాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తూ పోరాడుతున్నది.

ఎఎస్ఆర్ జిల్లా: ఆదివాసులు అత్యధికంగా నిర్వాసితులు అవుతున్న ప్రాంతం దేశంలోకెల్లా అత్యధిక మంది ఆదివాసులను జల సమాధి చేస్తున్న జిల్లాలో అల్లూరి సీతారామరాజు జిల్లా మాత్రమే. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 9 మండలాలలోని 270 గ్రామాలలో సుమారు 2.50 లక్షల మంది ఆదివాసులు జల సమాధి అవుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు, ఎర్రవరంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను గాలికొదిలేశాయి. ఆదివాసుల అడవులను అదాని పరం చేస్తున్నాయి. అటవీ హక్కుల చట్టాన్ని బలహీన పరచి అల్లూరి సీతారామరాజు జిల్లా షెడ్యూల్ ప్రాంతంలో అపారమైన సహజ వనరులు ఉన్న అడవులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నాయి. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన అనంతగిరి, కొయ్యూరు, చింతపల్లి, దేవరపల్లి, వేపాడ మండలాల్లో పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు, ఎర్రవరం, చింతలపూడి, మారికలో అదాని ఎనర్జీ, నవయుగ ప్రైవేట్ కంపెనీలకు హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. సుమారు 7 వేల ఎకరాల ఆటవీ భూములు అదానీ ఎనర్జీ తదితర సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యాన్ని 800 మెగావాట్ల నుండి 1800 మెగావాట్లకు, చింతలపూడి, మారిక మధ్యలో నిర్మాణ సామర్థ్యాన్ని 600 మెగావాట్ల నుండి 900 మెగావాట్లకు పెంచుతూ జీవో నంబర్ 51 జారీ చేసింది. ఆదివాసులకు నష్టం కల్గిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. పీసా గ్రామసభ ఆమోదం లేకుండా 1/70, అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించి షెడ్యూల్ ప్రాంతంలో ప్రైవేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందాలకు అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు నష్టం కలిగిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని, 1/70, అటవి హక్కుల, పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. దేవరాపల్లి మారిక గిరిజన సబ్ ప్లాన్ ప్రాంతంలో నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణంపై 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించి ఆదివాసుల ఆమోదం లేకుండా ముందుకెళ్తున్నది. హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ఆపాలని ఆదివాసి గిరిజన సంఘం పోరాటం చేస్తున్నది.

# ట్రంపు దెబ్బకు రొయ్యల రైతు కుదేలు



- అమెరికా సుంకాల పెంపుతో తగ్గిన ధరలు
- పంట చేతికొచ్చే దశలో కోలుకోలేని దెబ్బ
- ఆక్వా రంగంపై ప్రభావం ఉంటుందన్న సిఎం చంద్రబాబు

**ఒంగోలు,తెలంగాణ దిశ :** మన దేశం నుంచి అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతుండడంతో అక్కడ ఏ నిర్ణయం తీసుకున్నా ఇక్కడ ఈ తీవ్ర ప్రభావం పడుతోంది. అమెరికా అధ్యక్షులు ట్రంప్ భారత్‌ను రష్యాతో వాణిజ్యంపై హెచ్చరిస్తూ సుంకాల పెంపును ప్రకటించారు. తొలుత 25 శాతం సుంకం విధించారు. ఆ తర్వాత మరో 25 శాతం కూడా విధించారు. దీంతో, సుంకం 50 శాతానికి చేరింది. దీంతో, రెండు, మూడు రోజుల్లోనే రొయ్యలు పతనమయ్యాయి.
ట్రంప్ ప్రకటనను అడ్డుపెట్టుకొని కూడా వ్యాపారులు ధరలు తగ్గిస్తున్నారని రైతులు చెబుతున్నారు. పంట చేతికి వచ్చే దశలో ఈ పరిణామాలతో వారు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నెల రెండున 'అన్నదాతా-సుఖీభవ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా దర్శి వచ్చిన సిఎం చంద్రబాబు కూడా ట్రంప్ సుంకాల పెంపు ప్రభావం ఆక్వా రంగంపై పడుతుందని చెప్పారు. ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి. ఎగుమతులపైనా ఆంక్షలు, ప్రభావం ఉండడంతో మొత్తంగా ఆక్వా రంగం సంక్షోభంలో పడింది.
ధరల పతనం ఇలా: ఇటీవల వరకూ 20 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.640 ఉండగా, ఇప్పుడు రూ.590కు పడిపోయింది. 30 కౌంట్ ధర రూ.470, 40 కౌంట్ ధర రూ.380 ఉంది. వీటి ధర సగటున కిలోకు ధర రూ.40 పతనమైంది. ఈ లెక్కన టన్నుకు రూ.4 లక్షల వరకూ నష్టం వాటిల్లుతోంది. వెనామీ రొయ్య వంద కౌంట్ రూ.240 నుంచి రూ.220కు పడిపోయింది.
ఎగుమతుల్లో 20 శాతమే అమెరికాకు..: రాష్ట్రం నుంచి రొయ్యలు అమెరికాకు 20 నుంచి 30 శాతం ఎగుమతి అవుతుంటాయని చినగంజాం ప్రాంత ఆక్వా రైతు మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు. ఎక్కువగా శాతం చైనా, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ప్రభావమే ఎక్కువగా ఎగుమతులపై ఉంటుందని చెబుతున్నారు. రొయ్యలను దేశీయ వినియోగం తక్కువగా ఉంది. రెస్టారెంట్లలోనూ వీటిని తక్కువగా వినియోగిస్తున్నారు. ఆక్వా కంపెనీలు కూడా రొయ్యలను విదేశాలకు ఎగుమతిపైనే దృష్టి పెడుతున్నాయి. శింగరాయకొండ వద్ద ఉన్న భారీ ప్రాసెసింగు కంపెనీలు ఎగుమతులపైనే నడుస్తున్నాయి.
నిలిచిన ఎగుమతులు: ఒక కంటైనర్‌లో 16 టన్నులు ఎగుమతి అవుతుంటాయి. దీని విలువ సుమారు రూ.1.28 కోట్ల వరకూ ఉంటుంది. గతంలో ఐదు శాతం ట్యాక్స్ ప్రకారం ఎగుమతిదారులు రూ.6.40 లక్షలు కట్టేవారు. సుంకం 50 శాతానికి పెంపు వల్ల ఇప్పుడు రూ.64 లక్షలు కట్టాలి. దీంతో, ఎగుమతులు నిలిచిపోయాయి. తక్కువ కౌంట్ రొయ్యలను స్థానిక రెస్టారెంట్లు, మార్కెట్లలో అమ్మకాలు చేస్తే ధరలు హెచ్చుతగ్గుల సమయాల్లో నష్టం తగ్గే వీలుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**కోస్తా ప్రాంతంలో ఆయువుపట్టుగా ఆక్వా సాగు:**
ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లోనే కాకుండా కోస్తా జిల్లాల్లో ఆక్వా సాగు ఆయువు పట్టుగా, తీర ప్రాంత ఆర్థికాభివృద్ధికి కీలకంగా ఉంది. మధ్యతరగతి రైతులతోపాటు కంపెనీలు, రాజకీయ నేతలూ ఈ సాగులో ఉన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో వేటపాలెం, చినగంజాం, నాగులుప్పలపాడు, ఒంగోలు, కొత్తపట్నం, సింగరాయకొండ, ఉలవపాడు తదితర మండలాల్లో సుమారు 12,500 ఎకరాల్లోపైగా ఆక్వా సాగు ఉంది. వెనామీ, టైగర్ రొయ్యలను సాగు చేస్తున్నారు. రొయ్యల చెరువుల్లో సాగు చేసే వాటిలో 90 శాతం విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

# మళ్లీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ

**అనంతపురం,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు.. జిల్లాలు సరిహద్దులు, పేర్లు మార్పు.. మండలాల మార్పులు, చేర్పు లపై కసరత్తు చేస్తోంది. ఇటీవల ఏడుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో అనగాని సత్యప్ర సాద్, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకు మార్ యాదవ్, పి.నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డి లు సభ్యులుగా ఉన్నారు. తాజాగా కేబినెట్ భేటీలో జిల్లాలకు సంబం ధించిన అంశాలన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఈ మేరకు నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆ కేబినెట్ సబ్ కమిటీని ఆదేశిం చారు.ఈ మేరకు జిల్లాల పేర్ల మార్పు, ప్రధాన కేంద్రాలు, డివిజన్‌లు, సరిహద్దులు, మండలాల అంశంపై కమిటీ పరిశీలన ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారట. అలసు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారా అని అడిగారట. కొత్త జిల్లాల ఏర్పాటులో గత ప్రభు త్వం కొన్ని తప్పులు చేసిందన్న చంద్రబాబు.. వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారట. ఉపసంఘం సమావేశం అవుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎంకు వివరించారట. అయితే డిసెంబర్ నాటికి ఈ సమస్యల్ని ఓ కొలిక్కి రావాలని ఆలస్యం చేయొద్దని సూచించారట. ఈ ఉప సంఘం జిల్లాల పేర్ల మార్పు, సరిహద్దుల మార్పు, ప్రధాన కార్యాలయాల మార్పు వంటి అంశాలను పరిశీలిస్తుంది. వీటితో పాటుగా డివిజన్లు, మండలాల అంశాలను కూడా పరిశీలిస్తుంది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కూడా ఉపసంఘం పరిశీలించి నివేదికను తయారు చేయనుంది.ఏపీలో పలు కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్ల మార్పు, జిల్లాలు, మండలాలకు సంబంధించిన డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతాన్ని మార్కాపురం కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ గత ఐదేళ్లుగా వినిపిస్తోంది. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో కూడా చంద్రబాబు కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజకవర్గాలు కలిపి జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. ఈ అంశం కూడా ప్రస్తుతం తెరపైకి వచ్చింది. అన్నమయ్య జిల్లాకు సంబంధించి రాయచోటి కాకుండా రాజంపేట ప్రధాన కేంద్రంగా ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లాకు నర్సాపురాన్ని ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.. కానీ భీమవరాన్ని పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కేంద్రంగా ప్రకటించారు. ఇటు శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని ప్రజలు అడుగుతున్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా ఇదే డిమాండ్ వినిపిస్తున్నారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కేంద్రంగా పుట్టపర్తి ఉంది.కొత్త 26 జిల్లాల్లో ఒక గిరిజన జిల్లా ఉంటుందని చెప్పిన గత ప్రభుత్వం.. రెండు జిల్లాలను ప్రకటించింది. పాడేరు ప్రధాన కేంద్రం అల్లూరి సీతారామరాజు..పార్వతీపురం ప్రధాన కేంద్రంగా మన్యం జిల్లా ఏర్పాటైంది. అయితే మన్యం జిల్లా పేరు మార్చాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. రెవెన్యూ డివిజన్ల విభజనపై కూడా వినతులు వస్తు?న్నాయి. వీటితో పాటుగా పలు రెవెన్యూ డివిజన్లు, మండలాల అంశాలు కూడా తెరపైకి వచ్చాయి..

# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది.
తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయి ంచజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు.
దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు.
రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శత్రుత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు.
పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే- అమెరికా నుంచిఈతరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్న ది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి.

# పెరుగుతున్న దూరం...



**గుంటూరు,తెలంగాణ దిశ :** ఏపీలో అధికారం పోయిన తర్వాత బీజేపీకి దగ్గరయ్యేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు మాజీ సీఎం జగన్. బెంగుళూరు వేదికగా అక్కడి నేతల ద్వారా తనవంతు ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో బీజేపీ నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదు. దీంతో జగన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. దాని ద్వారా బల ప్రదర్శన చేశారు. జగన్‌కు మద్దతుగా ఉండే ఏపీలో కొందరు బీజేపీ నేతలు హైకమాండ్‌కి దృష్టికి పంపించినట్టు సమాచారం. ఎన్నికల్లో ఓడినా, మాజీ సీఎంకు ప్రజల్లో ఆదరణ ఉందన్నది అందులోని సారాంశం. ఈ విషయం లో కమలనాథుల నుంచి ఎలాంటి సంకేతాలు వచ్చేయో తెలీదు. మంత్రి సత్యకుమార్ ఎదురుదాడి చూసి షాకయ్యారు వైసీపీ నేతలు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలకు కౌంటరిస్తున్నారు టీడీపీ-జనసేన నేతలు. కానీ బీజేపీ నుంచి ఎలాంటి కౌంటర్లు పడలేదు. హైకమాండ్ సంకేతాలు ఏమో తెలీదుగానీ మంత్రి సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్య కుంభకోణం సూత్రధారి జగన్ అరెస్టు కానున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు కూటమి ఏడాది పాలనపై చర్చకు సిద్ధమేనంటూ ఎటాకింగ్ మొదలుపెట్టారు. ఉన్నట్లుండి మంత్రి సత్యకుమార్ కామెంట్స్‌పై వైసీపీలో అప్పుడే చర్చ మొదలైంది. మంత్రి మాటల వెనుక బీజేపీ హైకమాండ్ ఉండవచ్చని అంటున్నారు. అందువల్లే నేరుగా లిక్కర్ స్కామ్‌లో జగన్ అరెస్టు కావడం ఖాయమని ఓపెన్‌గా చెప్పారని అంటున్నారు. మంత్రి సత్యకుమార్ గురించి చెప్పనక్కర్లేదు. హోంమంత్రి అమిత్ షాకు సత్యకుమార్ నమ్మినబంటుగా చెబుతారు ఆ పార్టీ నేతలు. సమయం, సందర్భం వచ్చినప్పుడు ఆఫ్ ద రికార్డులో చెబుతుంటారు. అందువల్లే మొన్నటి ఎన్నికల్లో ఆయన ధర్మవరం నుంచి గెలవడం, ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి కావడం చకచకా జరిగిపోయిందని అంటున్నారు. దీనికితోడు లిక్కర్ కేసు వ్యవహారం వైసీపీని కకావికలం చేసింది. దాని మూలాలు ఏకంగా అధినేత మెడకు చుట్టుకున్నాయి. జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన బీజేపీ పెద్దలు మంత్రి సత్యకుమార్ ద్వారా ఎదురుదాడికి దిగేలా చేశాయని అనుకుంటున్నారు వైసీపీ నేతలు. ఈ లెక్కన వైసీపీకి కమలం నుంచి కష్టాలు తప్పవని అంటున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఏం జరుగుతుందో చూడాలి.


# హైదారాబాద్ లోనే ఇంకా ఏపీ ఆఫీసులు!

అమరావతి,తెలంగాణ దిశ : రాష్ట విభజన జరిగి 11 సంవత్సరాలు దాటుతోంది. కానీ ఇంతవరకు విభజన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. సమస్యలు పరిష్కరించడం లేదు. రాజకీయ భిన్న ప్రభుత్వాలు, విభేదించే నాయకుల పుణ్యమా అని విభజన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన రెండు కార్యాలయాల జాడలేదు. దీంతో ఏపీ ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ప్రధానంగా ఆధార ప్రాంతీయ కార్యాలయం, జనాభా లెక్కల సేకరణ కార్యాలయం ఇప్పటికీ తెలంగాణ నుంచి పనిచేస్తున్నాయి. దీంతో ఏ చిన్న సమస్యకు పరిష్కారం కావాలన్నా.. హైదరాబాదులోని ప్రాంతీయ కార్యాలయాలకు సంప్రదించాల్సి వస్తోంది. అసలు ఈ కార్యాలయాలు ఏపీలో కార్యకలాపాలు ప్రారం భించేలా చేయడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపణలు వినిపి స్తున్నాయి.ఆ వచ్చేఏడాది ద్వితీయార్థంలో జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జనాభా లెక్కల సేకరణ కార్యాల యం తెలంగాణ నుంచే పని చేస్తుంది.ఏపీ జనగణన ఆపరేషన్ డైరెక్టర్గా ఐఏఎస్ అధికారి నివాస్ ను నియమిస్తూ జూలై 16న కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. అందులోనూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేయాలని నిర్దేశించింది రాష్ట్ర విభజ జరిగినా.. ఏపీ మాత్రం దేశంలో పెద్ద రాష్ట్రంగానే ఉంది. విభజన హామీల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏపీకి తరలించాల్సి ఉంది. 11 ఏళ్లు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రం ఏపీ వైపు చూడడం లేదు. దానికి కారణం లేకపోలేదు. ఏపీకి రాజధాని లేకపోవడమే ప్రధాన కారణం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల జనాభా గణన కార్యాలయాలకు సొంత వెబ్ సైట్లు ఉన్నాయి. అందులో ఆయా రాష్ట్రాలు, జిల్లాల వారిగా జనాభా లెక్కల వివరాలు, గెజిట్ నోటిఫికేషన్లు ఉంటాయి. మన పక్కనే ఉన్న తమిళనాడు, ఒడిస్సా, కర్ణాటక కార్యాలయాలకు సైతం వెబ్సైట్లు ఉన్నాయి. తెలంగాణలో కొనసాగుతున్న ఏపీకి సంబంధిం చిన కార్యాలయానికి మాత్రం సొంత వెబ్సైట్ లేదు.ఇది ముమ్మాటికి ఇబ్బందికరమే.ప్రస్తుతం దేశ పౌరుడికి గుర్తింపు ఆధార్ విశిష్ట ప్రాధికార పత్రంగా దానికి గుర్తింపు ఉంది. అయితే ఆధార్ వ్యవహారాలను పర్యవేక్షించే యుఐడిఏఐ ప్రాంతీయ కార్యాలయం కూడా ఏపీలో లేదు. ఏపీకి సంబంధించిన ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా యుఐడిఏఐ కి ఎనిమిది ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. ప్రజల సౌలభ్యం కోసం ఆర్వోల పరిధిలో రాష్ట్ర కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏర్పాటైన ఈ కార్యాలయం.. ఏపీలో మాత్రం లేదు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా హైదరాబాదులోని అధికారులనే సంప్రదించాలి. ఫోన్ చేసి అడిగితే అధికా రులు అందుబాటులో లేరనే సమాధానం వస్తుంటుంది. దీంతో ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతున్నారు.

# ట్రబుల్ షూటర్ కోసం.. హైరానా!


**నెల్లూరు,తెలంగాణ దిశ :** విజయసాయి రెడ్డి విషయంలో జగన్ ఎటూ తేల్చుకోలేక పోతున్నారా? వైసీపీలోకి రీఎంట్రీ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేకపోతున్నారా? అసలు వైసీపీ అధినేత మదిలో ఏముంది? సాయి రెడ్డి విషయంలో ఎలాంటి ఆలోచనతో ఉన్నారు? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాది నుంచి ఉన్నారు విజయసాయిరెడ్డి. అధినేత కష్టసుఖాల్లో సైతం పాలుపంచుకు న్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అహర్నిశలు శ్రమించారు. అటువంటి నేత ఇటీవల పార్టీకి దూరమ య్యారు. ఇంతవరకు ఏ పార్టీలో కూడా చేరలేదు. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నా యని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అటు విజయసాయి రెడ్డికి, ఇటు జగన్మోహన్ రెడ్డికి మధ్య సన్నిహితంగా ఉన్న రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. అయితే విజయసాయిరెడ్డి పై కొంతమంది నేతల అభ్యంతరం ఉండడంతోనే జగన్ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందన్న ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలో విజయసాయిరెడ్డి పాత్ర స్పష్టంగా ఉంది. సాయి రెడ్డి వైయస్సార్ కుటుంబ ఆడిటర్ గా ఉండేవారు. అలా జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. జగన్ తో పార్టీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొ న్నారు. అవినీతి కేసుల్లో 16 నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు బీజం వేసింది విజయసాయిరెడ్డి అని అప్పట్లో టాక్ నడిచింది. అందుకు తగ్గట్టుగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డారు విజయసాయిరెడ్డి. తొలిసారి పార్టీ అధికారంలోకి రాకపోయినా.. ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా.. ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసి.. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కారణమయ్యారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తన హవాను చెలాయించారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఒక ప్రత్యేక పరిస్థితుల్లో బయటకు వెళ్లారు విజయసాయిరెడ్డి.అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. కూటమి ప్రభుత్వ ఉక్కు పాదం మోపుతోంది. జగన్ చుట్టూ ఉన్న నేతలంతా అరెస్టు అయ్యారు. రాష్ట్రంలో ఇతర పార్టీల నుంచి సహకారం లేదు. జాతీయ స్థాయిలో సైతం మద్దతు తెలిపేవారు కరువయ్యారు. జాతీయ పార్టీలతో లాబీయింగ్ చేసే నేత కూడా కనిపించకుండా పోయారు. విజయసాయిరెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి సన్నిహిత నేత ఆయనకు గుర్తు చేసినట్లు తెలుస్తోంది. పార్టీలోకి విజయసా యిరెడ్డిని తీసుకొస్తే మంచిదని ఆయన సలహా ఇచ్చినట్లు సమాచారం. అయితే జగన్మో హన్ రెడ్డి మాత్రం ఈ విషయంపై ఏమీ మాట్లాడలేదని తెలుస్తోంది. అయితే ఏదైనా విషయాన్ని ముఖం మీద తేల్చేయడం జగన్ కు ఉన్న అలవాటు. దీంతో విజయసాయిరెడ్డి విషయంలో ఆలోచన చేస్తున్నట్లు అర్థమవుతోంది.అయితే విజయసాయిరెడ్డి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని చాలామంది నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాకినాడ సి పోర్టు కేసు విచారణకు హాజరైన ఆయన మాట్లాడిన తర్వాతే.. మద్యం కుంభకోణం కేసులో సిట్ చర్యలను వేగవంతం చేసింది. నేతల అరెస్టు ప్రారంభమైంది. కేవలం విజయసాయిరెడ్డి ఇచ్చిన సమాచారంతోనే ప్రత్యేక దర్యాప్తు బృందం పట్టు బిగించిందన్న అనుమానాలు ఉన్నాయి. అటువంటి నేతను ఎలా పార్టీలోకి తీసుకుంటారని చాలామంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డి విజయసా యిరెడ్డి విషయంలో ఎలా అడుగు ముందుకు వేయాలో తెలియడం లేదు. అందుకే తన నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ప్రచారం నడుస్తోం ది. మొత్తానికి అయితే పరిస్థితులు చూస్తుంటే విజయసాయిరెడ్డి వైసీపీలోకి రీఎంట్రీ ఖాయమని తెలుస్తోంది.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన



**మంథని,తెలంగాణ దిశ :** మంథని మండలం గాజులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా ప్రజల నుండి భారీ స్పందన లభించింది. శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రి వైద్య సిబ్బంది డాక్టర్ మేఘన గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి ఉచిత మందుల పంపిణీ చేశారు.మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు. నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న, శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే సన్ రైస్ ఆసుపత్రియాజమాన్యానికిమాజీ సర్పంచ్ సుధాకర్ మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్,సన్ రైస్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ రాజేందర్, మార్కెటింగ్ ఎక్జ్యూటివ్ తిరుపతి, డాక్టర్ మేఘన, ఆసుపత్రి మార్కెటింగ్ కోఆర్డినేటర్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కామన్ మ్యాన్‌గా చంద్రబాబు...



**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పాలనా విధానంలోనే కాదు.. ప్రజలతో మమేకమయ్యే తీరు కూడా మారింది.నారా చంద్రబాబు నాయుడు ఏపీ సీఎం అప్పుడప్పుడు కామన్ మ్యాన్‌లానూ మారిపోతున్నారు. ఒకప్పటి చంద్రబాబుకు.. ఇప్పుడు కనిపిస్తున్న చంద్రబాబుకు చాలాతేడాఉంది. ప్రజాసేవే అసలైన రాజకీయం అని నమ్మిన నాయకుడు.. ఆ ప్రజలతోనే మమేకమవుతున్నారు. జనంలో ఉంటున్నారు. జనంలా ఉంటున్నారు. చంద్రబాబు గతంలో సీఎంగా ఉన్నప్పుడు.. ఎక్కువగా పరిపాలనలోనే బిజీగా ఉండేవారు. ఆఫీసుకే పరిమితమయ్యేవారు. ఇప్పుడు ప్రజల మధ్యకే నేరుగా ఎ`ళ్తున్నారు. సీఎం అంటే సిన్సియర్‌గా పాలనపై దృష్టిపెట్టడమే కాదు.. అప్పుడప్పుడు సింపుల్‌గా ఇలా జనాలతో కనెక్ట్ అవడం కూడా అనే కొత్త ఒరవడికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. సింప్లిసిటీ అంటే ఏమిటో చూపించిన సీఎం.

జూలై 2 వ తేదీ.. తూర్పుగోదావరి జిల్లా...

రెండు కిలోమీటర్లమేర పోశిబాబును తన కారులో వెంటపెట్టుకుని చర్మకారుని ఇంటికి చంద్రబాబు వెళ్లారు. కొవ్వూరు నియోజకవర్గంలోని ధర్మవరంనుంచి మలకపల్లి వరకూ తన కారులోనే పోశిబాబును ఎక్కించుకుని సీఎం ప్రయాణించారు. కారులో వెళ్తూ పోశిబాబుతో ముఖ్యమంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. పోశిబాబునుంచి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. చర్మకారుడు పోశిబాబు కుటుంబ సభ్యుల వివరాలు, వాళ్లు ఏం చేస్తున్నారనే అంశంపై ఆరా తీశారు

ఆగస్టు 2వ తేదీ ప్రకాశం జిల్లా..: ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా ఎప్పటిలా కాకుండా.. వినూత్నంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. భారీ వేదిక లేదు.. భారీ టెంట్లు లేవు.. కుర్చీలు లేవు.. దద్దరిల్లిపోయే సౌండ్ లేదు..

దిమ్మతిరిగిపోయే ఏర్పాట్లు లేవు. మండుటెండలో.. పంటల పొలాల మధ్యలో.. రైతన్నల సమక్షంలోనే.. సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని.. ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నెరవేర్చింది కూటమి ప్రభుత్వం. కల్లంలో ఏర్పాటు చేసిన మంచం మీదే కూర్చున్నారు. రైతులతో పాటే సింపుల్‌గా కుర్చీలో రిలాక్స్ అయ్యారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా రెట్టింపు సంక్షేమం అందుకున్న ప్రజలు సంతోషంగా ఉన్నారని.. ఇంతకంటే తనకు కావాల్సిందేముందని బాబు చెబుతున్న తీరు చూస్తుంటే.. ఆయనలో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

రోజుకు ఒక్కసారైనా నన్ను తలుచుకుంటారా...

ఎన్ని కష్టాలున్నా.. అవన్నీ తన వరకే పరిమితమని.. జనం సుఖ,సంతోషాలతో ఉండాలనేదే తన ఆకాంక్ష అని అంటున్నారు. రోజుకు ఒక్కసారైనా తనని తలుచుకుంటారా? అని జనాన్ని అడగడం కూడా కొత్తగా కనిపిస్తోంది. రాజకీయ నేతగా, సీఎంగా.. చంద్రబాబు రాజకీయ జీవితం ఎప్పుడూ విజన్, క్రమశిక్షణ, అభివృద్ధి అనే వాటి చుట్టే తిరుగుతూ ఉంటుంది. కానీ.. నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా రెండోసారి అధికారం చేపట్టాక.. బాబులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పేదల సేవ అనే కార్యక్రమంతో.. జనంతో మమేకమై, వారి మధ్యే ఎక్కువ సమయం గడుపుతున్నారు. పేదల సేవకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల మధ్యకు తీసుకెళ్తూ కొత్త ఒరవడి సృష్టించారు. ఈ మార్పు కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాదు.. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే నిజమైన సంకల్పానికి నిదర్శనం. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపైనే దృష్టి. నిజానికి చంద్రబాబు ఎప్పుడు సీఎంగా ఉన్నా.. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపై దృష్టి సారించిన నాయకుడిగానే కనిపించేవారు. అమరావతిని ఆధునిక రాజధానిగా రూపొందించే విజన్‌తో.. ఆయనెప్పుడూ బిజీగానే గడిపేవారు. కానీ.. ఇప్పుడు చంద్రబాబు ఫోకస్ ఏపీ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు, పేదల సంక్షేమం చుట్టే తిరుగుతోంది.

**కుప్పంలో 250 కుటుంబాల దత్తత**

పీ4 పథకంలో భాగంగా.. తన సొంత నియోజకవర్గం కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఇందులో.. ఆయన కుటుంబం కూడా భాగస్వామ్యం కావడం విశేషం. ఇది.. చంద్రబాబులోని సామాజిక స్పృహని, నాయకత్వంలో సానుభూతిని ప్రతిబింబిస్తోంది. కడప జిల్లా గూడెం చెరువు గ్రామంలో నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామంలోని ఉల్సాల అలివేలమ్మ ఇంటికెళ్లి.. వారితో కాసేపు ముచ్చటించారు. వారి బాగోగులను తెలుసుకున్నారు. అలివేలమ్మకు వితంతు పెన్షన్ అందించారు. వారింట్లో ఉన్న చేనేత మగ్గాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. అక్కడి నుంచి బుల్లెట్ ప్రూఫ్ కారు వదిలి.. ఆటోలో సామాన్యుడిలా ప్రయాణించి.. ప్రజావేదిక దగ్గరకి చేరుకున్నారు. మార్గం మధ్యలో ఆటో డ్రైవర్ల ఇబ్బందుల గురించి, కూటమి ప్రభుత్వ పాలన గురించి ఆరా తీశారు. నెలలో ఒక్కసారైనా ఇలా జనంలోకి చంద్రబాబు. సాధారణంగా ఫించన్ అందించాలంటే.. ఓ గ్రామ స్థాయి అధికారి వెళితే సరిపోతుంది. కానీ.. సీఎం చంద్రబాబే నేరుగా వెళ్లి ఫించన్ అందించడమే ఇప్పుడు సరికొత్తగా అనిపిస్తోంది. ఇలా చేయడం వల్ల.. జనంలో సీఎం అంటే భరోసా పెరుగుతుంది. ఎప్పుడూ వార్తా పత్రికలు, టీవీల్లో కనిపించే ముఖ్యమంత్రి.. తమ ఇంటికి రావడంతో.. ఏవైనా సమస్యలుంటే నేరుగా ఆయనకే చెప్పుకునేందుకు వీలుంటుంది. ప్రభుత్వ పాలనపైనా తమ అభిప్రాయాన్ని నేరుగా సీఎంకే చెప్పే అవకాశం ఉంటుంది. తమ పాలనపై జనం ఏమనుకుంటున్నారనేది కూడా ముఖ్యమంత్రికి క్లియర్‌గా తెలుస్తుంది. అందుకోసమే.. నెలలో ఒకసారైనా ఇలా జనం మధ్యలోకి వెళ్తున్నారు సీఎం చంద్రబాబు.

గండి కోటలో విద్యార్థులతో ముచ్చ

ఓ ముఖ్యమంత్రి.. గండికోట లాంటి టూరిస్ట్ స్పాట్‌ని సందర్శిస్తే.. చుట్టూ నాయకులు, అధికారులు.. హడావుడి.. ఆ సీనే వేరేలా ఉంటుంది. కానీ.. చంద్రబాబు గండికోట టూర్‌లో అలాంటివేవీ కనిపించలేదు. సీఎం సింపుల్‌గా కారు దిగి.. స్థానికంగా ఉండే గైడ్‌తోనూ, టూరిజం సిబ్బందితోనూ, స్థానికులతోనూ ముచ్చటించారు. టూరిస్టుల రాక, వసతుల గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. టూరిజం పరంగా గండికోటను మరింత డెవలప్ చేసేందుకు.. ఏమేం వసతులు కల్పించాలి? ఎలాంటి ఏర్పాట్లు చేయాలని.. అక్కడున్న వాళ్లనే అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయంలో.. సింపుల్‌గా టూరిజం శాఖ అధికారులతో ఓ రివ్యూ చేసి.. అవసరమైన నిధులు మంజూరు చేస్తే అయిపోతుందనుకోలేదు బాబు. అక్కడికి వెళ్లి.. అక్కడున్న వాళ్లతో మాట్లాడిక.. ఏం కావాలో అడిగి తెలుసుకోవడమే.. ఇప్పుడు చంద్రబాబులో వచ్చి మార్పు. ఇదే.. ఇప్పుడు స్పష్టంగా తెలుస్తోంది. చంద్రబాబు అంటే.. ప్రజలతో సన్నిహితంగా మెలిగే నాయకుడిగా కంటే.. ఓ విజనరీ అడ్మినిస్ట్రేటర్‌గానే గుర్తింపు ఎక్కువ. కానీ.. ఈ బాబు.. ఆ బాబు కాదు. ఇప్పుడంతా.. అప్‌డేటెడ్ పబ్లిక్ వెర్షన్. ప్రతి పథకాన్ని జనంలోకి వెళ్లి ప్రారం భిస్తున్నారు. జనానికే.. నేరుగా అందిస్తున్నారు. తమ ప్రభుత్వం వల్ల జరుగుతున్న మంచిని.. ప్రజలకే వివరిస్తున్నారు. చంద్రబాబులో ఇంతటి మార్పు ఎందుకొచ్చింది? దీని వెనుక రాజకీయ వ్యూహం దాగుందా? జనం విషయంలో తెలుస్తున్న చంద్రబాబు చిత్తశుద్ధి! ప్రజలు ఎన్నుకున్న నాయకుడు.. ప్రజా పాలనపై దృష్టి పెట్టడమే కాదు.. అప్పుడప్పుడు ప్రజలతోనూ కలిసిపోతున్నారు. సామాన్యులతో.. సామాన్యుడిలా మెలుగుతున్నారు సీఎం చంద్రబాబు. జనాన్ని నేరుగా కలిసేందుకు, వారి సమస్యల్ని వినేందుకు సమయం కేటాయిస్తున్నారు. ఈ మార్పు.. ఓ రాజకీయ వ్యూహంగా కనిపిస్తున్నప్పటికీ.. జనం విషయంలో చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి కూడా స్పష్టంగా తెలుస్తోంది. సత్యసాయి జిల్లాలో కొత్తచెరువు పాఠశాలలో టీచర్‌గా మారి.. విద్యార్థులకు పాఠాలు బోధించారు. వారితో కలిసి.. మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు పెడుతున్న ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. తల్లికి వందనం పథకం లబ్ధిదారుల్ని నేరుగా కలిసి.. వారి స్పందనని తెలుసుకున్నారు. కుప్పంలో ఇంటింటికీ తిరిగి.. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జనం సాధకబాధకాలు వింటూ ముందుకు సాగుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో సామాన్య ప్రజల ఇళ్లకు నేరుగా వెళ్లడం. వారి బాగోగులు తెలుసుకోవడం చేశారు. మలకపల్లిలో చర్మకారుడు పోశిబాబును స్వయంగా తన కారులో ఎక్కించుకున్నారు.

తన కాన్వాయ్‌లో కామన్ మ్యాన్‌తో కలిసి ప్రయాణించారు. పోశిబాబు వృత్తి, జీవన స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. పోశిబాబు ఇంటికి వెళ్లి దప్పులు, చెప్పుల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయంగా.. చర్మకార పింఛను అందజేశారు. పేదల సేవలో కార్యక్రమంతో జనంలోకి సీఎం చంద్రబాబు. పేదల సేవలో కార్యక్రమంతో.. మత్స్యకారులు, పారిశుద్ధ్య కార్మికులు, చేనేత కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, బైక్ మెకానిక్.. ఇలా అన్ని వర్గాల ప్రజలను కలుసుకుంటున్నారు. ప్రజల మధ్యలో ఓ సామాన్యుడిగా కనిపిస్తూ, వారి ఆకాంక్షలను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు చంద్రబాబు. గతంలో ఆయనపై వచ్చిన రాజకీయ విమర్శలను.. ఈ కొత్త విధానం ద్వారా సీఎం తిప్పికొడుతున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయ్. ముఖ్యంగా.. పీ4 లాంటి పథకాల ద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు చేస్తున్న కృషి.. ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో కొత్త ఆశల్ని రేకెత్తిస్తోంది. ఈ కార్యక్రమాల వెనుక రాజకీయ వ్యూహం ఉన్నా.. లేకపోయినా.. రాష్ట్ర ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు.. చిత్తశుద్ధితో చంద్రబాబు చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తున్నాయ్. పైగా.. తన రాజకీయ ప్రత్యర్థి అయిన జగన్‌ని.. తిరిగి అధికారంలోకి రానివ్వనని చంద్రబాబు ఘంటాపథంగా చెబుతున్నారు.

# సుంకాల సవాల్..


# ఇండియాకు ఇదో అవకాశం..!

ముంబై : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు భారతీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకుగానూ ఈ అదనపు 25% సుంకాలను విధించారు. ఈ సంక్షోభ సమయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఈ సవాలును అవకాశంగా మలచుకోవాలని సూచిస్తూ కీలక సంస్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. 1991లో విదేశీ మారక నిల్వల సంక్షోభం భారత్‌ను ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించినట్లే, ఈ సుంకాల మథనం భారత్‌కు 'అమృతం' లభించే అవకాశాన్ని కల్పించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు, ఇప్పటికే ఉన్న 25% సుంకాలకు అదనంగా 25% 'పెనాల్టీ' సుంకంగా రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా విధించబడ్డాయి. ఈ సుంకాలు ఆగస్టు 27 నుంచి అమలులోకి రానున్నాయి, ఇవి భారత్ యొక్క 86 బిలియన్ డాలర్ల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. వస్త్రాలు, ఆక్వా ఉత్పత్తులు, తోలు, ఔషధాలు, ఆటోమొబైల్ రంగాలు వంటి కీలక రంగాలు వెంటనే నష్టపోయే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం ఈ సుంకాలను 'అన్యాయం, అసమంజసం' అని విమర్శిస్తూ, దేశ ఆర్థిక భద్రత మరియు ఇంధన అవసరాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోలు అవసరమని సమర్థించింది. అయినప్పటికీ, ఈ సుంకాలు భారత ఆర్థిక వృద్ధిని 0.2?0.3% వరకు తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.ఆనంద్ మహీంద్రా ఈ సుంకాల యుద్ధాన్ని 1991 విదేశీ మారక నిల్వల సంక్షోభంతో పోల్చారు, ఇది భారత్‌లో ఆర్థిక సంస్కరణలకు దారితీసింది. ఈ 'సుంకాల మథనం' నుంచి 'అమృతం' పొందేందుకు రెండు కీలక సూచనలను ఆయన ప్రతిపాదించారు. మొదటిది, వ్యాపార సౌలభ్యతను గణనీయంగా మెరుగుపరచడం. సమర్థవంతమైన సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను సృష్టించడం ద్వారా పెట్టుబడులకు భారత్‌ను ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చాలని సూచించారు. రాష్ట్రాలు, కేంద్రం సమన్వయంతో ఈ వ్యవస్థను అమలు చేయాలని, వేగం, సరళత, ఊహాజన్యతను నిర్ధారించాలని ఆయన నొక్కి చెప్పారు. రెండోది, పర్యాటక రంగాన్ని విదేశీ మారక నిల్వలు, ఉపాధి సృష్టికి శక్తివంతమైన సాధనంగా మార్చడం. వీసా ప్రాసెసింగ్‌ను వేగవంతం చేయడం, పర్యాటక కారిడార్‌లను అభివృద్ధి చేయడం, భద్రత, పరిశుభ్రత వంటి అంశాలను మెరుగుపరచడం ద్వారా ఈ రంగాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు.మహీంద్రా సూచనలు కేవలం ఈ రెండు అంశాలకే పరిమితం కాదు. ఆయన మరింత విస్తృతమైన సంస్కరణలను ప్రతిపాదించారు, వీటిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ద్రవ్య సహాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం, ఉత్పాదన?లింక్డ్ ఇన్సెంటివ్ పథకాల విస్తరణ, తయారీ రంగంలో దిగుమతి సుంకాలను క్రమబద్ధీకరించడం వంటివి ఉన్నాయి. ఈ చర్యలు భారత ఉత్పత్తుల యొక్క పోటీతత్వాన్ని పెంచడంలో సహాయపడతాయని, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇతర దేశాలు తమ జాతీయ ప్రయోజనాలను ప్రాధాన్యతగా భావిస్తున్నట్లే, భారత్ కూడా స్వావలంబన, ఆర్థిక శక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యూరోపియన్ దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ సుంకాల ఒత్తిడిని ఎదుర్కొంటూ, రక్షణ ఖర్చులను పెంచడం ద్వారా ఆర్థిక విధానాలను సవరించడం ద్వారా ఆర్థిక పునరుజ్జీవనానికి పునాది వేశాయి. అదేవిధంగా, కెనడా తన రాష్ట్రాల మధ్య ఉన్న వాణిజ్య అడ్డంకులను తొలగించడం ద్వారా ఆర్థిక సమైక్యతను సాధిస్తోంది.

ఈ 'అనూహ్య పరిణామాలు' దీర్ఘకాలంలో ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని మహీంద్రా అభిప్రాయపడ్డారు. భారత్ కూడా ఈ విధమైన వ్యూహాత్మక సంస్కరణల ద్వారా గ్లోబల్ ఆర్థిక వేదికపై తన స్థానాన్ని బలోపేతం చేసుకోవచ్చని ఆయన సూచించారు. డొనాల్డ్ ట్రంప్ విధించిన 50% సుంకాలు భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నప్పటికీ, ఆనంద్ మహీంద్రా ఈ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకోవాలని సూచిస్తున్నారు.

తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచే సంస్కరణల ద్వారా భారత్ తన ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసుకోవచ్చు. మహీంద్రా పిలుపు భారత్‌ను స్వావలంబన, గ్లోబల్ ఆర్థిక వేదికపై నమ్మకమైన శక్తిగా నిలబెట్టే దిశగా ఒక బలమైన మార్గనిర్దేశం.

## భారత్ నుండి ఆర్డర్‌లను నిలిపివేసిన అమెజాన్, వాల్‌మార్ట్ సంస్థలు..!




వాషింగ్టన్ : భారత్‌పై ట్రంప్ సుంకాల రెట్టింపు ప్రకటన తర్వాత అమెజాన్, వాల్‌మార్ట్, టార్గెట్, గ్యాప్‌వంటి ప్రధాన సంస్థలు ఆ దేశం నుండి ఆర్డర్‌లను నిలిపివేసినట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం ప్రకటించాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతీయ వస్తువులపై 50శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తదుపరి నోటీసు వచ్చే వరకు వస్త్రాలు, ఫ్యాషన్ ఉత్తతులను నిలిపివేయాలని కోరుతూ అమెరికా సంస్థలు భారత ఎగుమతిదారులకు లేఖలు, మెయిల్స్ పంపినట్లు తెలిపాయి. అదనపు సుంకాల భారాన్ని భారత కొనుగోలుదారులు చెల్లించాలా లేదా ఎగుమతి సంస్థలు చెల్లించాలా అన్న అంశంపై స్పష్టత రావాల్సి వుందని పేర్కొన్నాయి. అధిక సుంకాల ఖర్చులను 30శాతం నుండి 35 శాతం వరకు పెంచవచ్చని, దీంతో ఆర్డర్లు 40శాతం నుండి 50శాతం తగ్గే అవకాశం ఉందని, సుమారు 4-5 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లవచ్చని తెలిపాయి. భారత్‌లో వెల్స్పన్ లివింగ్, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్, ఇండో కౌంట్ మరియు ట్రైడెంట్ వంటి ప్రధాన ఎగుమతిదారు సంస్థలు అమెరికా అమ్మకాలతో 40 శాతం నుండి 70శాతం వరకు లాభాలను ఆర్జిస్తున్నాయి. సుంకాల పెంపుతో అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారతీయ దుస్తులు, ఫ్యాషన్ ఉత్పతులకు అమెరికా అతిపెద్ద దిగుమతిదారుగా ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుండి 36.61 బిలియన్ డాలర్ల ఎగుమతులు వెళ్లగా, వాటిలో 28శాతం అమెరికాకే వెళ్లాయి. బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలపై అమెరికా 20శాతం మాత్రమే సుంకాలు విధించడంతో .. ఈ ఉత్పత్తుల కోసం ప్రత్యామ్నాయాన్ని ఎంచుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# డ్రగ్స్‌కు ఎడిక్ట్ అవుతున్న డాక్టర్లు..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** వైద్యో నారాయణో హరి అన్నారు..! అంటే వైద్యుడు దేవుడితో సమానం. సమాజంలో డాక్టర్‌కు అంతటి హోదానిచ్చాం మనం. కానీ వరుస ఘటనలు వైద్య వృత్తికే మచ్చ తెచ్చేలా ఉన్నాయి. గతకొన్ని రోజులుగా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతూ వందలాది మందిని అరెస్ట్ చేసిన ఈగల్ టీమ్.. పక్కా సమాచారంతో మెడిసిటీ మెడికల్ కాలేజీపై ఫోకస్ పెట్టింది. ఆ కాలేజీకి డ్రగ్స్ ఎలా వెళ్తున్నాయి..? ఎవరు తీసుకెళ్తున్నారు..? అంటూ నిఘా పెట్టి పలువురిని అరెస్ట్ చేయడంతో పాటు షాకింగ్ విషయాలు వెల్లడించారు అధికారులు. లేటెస్ట్‌గా ఈగల్ టీమ్‌కి దొరికిన డాక్టర్స్ డ్రగ్స్ డైరీ షాక్‌కి గురిచేస్తోంది. అటు పెడ్లర్ల లావాదేవీలు చూసి అధికారులే అవాక్కయ్యారు.జరీనాభాను, అర్ఫాత్ ఖాన్.. ఇద్దరు డ్రగ్స్ పెడ్లర్లను పట్టుకున్నారు ఈగల్ టీమ్ అధికారులు. ఆ ఇద్దరి ఫోన్ కాల్స్, యూపీఐ ట్రాన్సాక్షన్‌ను ట్రాక్ చేసి 100 మంది డ్రగ్స్ కన్జ్యూమర్స్‌ను పట్టుకున్నారు. ఆ వందమందిలో 32మంది మెడిసిటీ కాలేజీకి చెందిన మెడికోలు ఉండటం షాక్‌కు గురిచేస్తోంది. ఆ ముప్పై రెండు మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. తొమ్మిది మందికి పాజిటివ్ వచ్చింది. పాజిటివ్ వచ్చినవారిలో ఇద్దరు మహిళా డాక్టర్లు ఉన్నట్లు తేల్చారు. ఈగల్ టీమ్‌కి దొరికిన ఇద్దరు పెడ్లర్లు మామూలోళ్లు కాదు..! అర్ఫాత్‌ఖాన్, జరీనాభానును అరెస్ట్ చేసిన అధికారులు విస్తుపోయే వాస్తవాలు వెల్లడించారు. అర్ఫాత్‌ఖాన్ దగ్గర నుంచి 6కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జరీనాభాను అకౌంట్ నుంచి జరిగిన ట్రాన్సాక్షన్స్ చూసి అధికారులే షాక్ అయ్యారు. కోటి యాభై లక్షల రూపాయల లావాదేవీలను గుర్తించారు. అందులో 26 లక్షల రూపాయలు హైదరాబాద్‌కు చెందిన డీలర్స్ నుంచి వచ్చినట్లు తెలిపారు.డ్రగ్స్ సరఫరా, ఆర్థిక లావాదేవీలు అటుంచితే? ముంబై, గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు అధికారులు. ఈ ఇద్దరికి సుమారు 100మంది డ్రగ్స్ డీలర్లతో లింకులున్నట్లు గుర్తించారు. అందులో 51మంది హైదరాబాద్‌లో ఉన్నట్లు తేల్చారు. వాళ్లను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు.మొత్తంగా? మెడిసిన్ వెళ్లాల్సిన మెడికల్ కాలేజీకి డ్రగ్స్ వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది..! ఒకే కాలేజీకి చెందిన 32 మంది మెడికోలు డ్రగ్స్‌కు బానిసవ్వడం షాక్‌కి గురిచేస్తోంది.

# ట్రంప్ తెంపరితనం...



ట్రంప్ నాలుక ఎప్పుడు మడతెట్టేస్తాడో ఎవరికీ తెలియదు.. ఏం మాట్లాడుతాడో అర్థం కాదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అమెరికా తప్ప ఇతర ఏ దేశంపైన అయినా తన నోటిదూల వ్యక్తం చేస్తుంటాడు. తాజాగా భారత్ పైనే అదే అసహనాన్ని వెళ్లగక్కాడు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేరుపొందిన భారతదేశాన్ని "డెడ్ ఎకానమీ" అని ఆయన వ్యాఖ్యానించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెలరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. ఈనేపథ్యంలో అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబం ధాలు దెబ్బతింటున్నాయి. అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.భారత్, అమెరికా మధ్య సంబంధాలు చారిత్రకంగా సమతుల్యంగా సాగుతున్నప్పటికీ, ఇటీవలి కాలంలో డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా, భారత్‌పై కోపంతో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.

భారత్ ఆర్థిక వృద్ధి, విదేశాంగ విధానం, వాణిజ్య ఒప్పందాలపై స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలు ఈ ఉద్రిక్తతకు కారణాలుగా కనిపిస్తున్నాయి.అమెరికా డెయిరీ ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేయడానికి నిరాకరించడం ట్రంప్ కోపానికి ఒక ముఖ్య కారణం. చైనా అమెరికా డెయిరీ ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడంతో, భారత్‌ను కొత్త మార్కెట్‌గా చూసిన అమెరికా, ఈ విషయంలో నిరాశకు గురైంది. అమెరికాలో పశువులకు మాంసాహార ఆహారం ఇవ్వడం వల్ల ఉత్పత్తి అయ్యే పాల ఉత్పత్తులు భారత సాంస్కృతిక, ఆహార ఆచారాలకు అనుగుణంగా లేకపోవడంతో ప్రధాని మోదీ ఈ ఒప్పందాన్ని తిరస్కరించారు. ట్రంప్ దీనిని అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు అడ్డంకిగా భావించారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం అమెరికాకు మరో కీలక సమస్యగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆర్థికంగా మద్దతు ఇస్తున్న దేశంగా భారత్‌ను అమెరికా దృష్టిలో ఉంచింది. ఈ యుద్ధం ఆగితే ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలను స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ ఆలోచనకు భారత్ అడ్డంకిగా కనిపిస్తోంది.

భారత్ యొక్క ఈ విదేశాంగ విధానం, తన శక్తి అవసరాలను స్వతంత్రంగా నిర్వహించుకునే ప్రయత్నంగా ఉన్నప్పటికీ, అమెరికా దీనిని తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలకు వ్యతిరేకంగా భావిస్తోంది. పాకిస్తాన్‌లోని అణ్వాయుధాలపై అమెరికా పెట్టిన నియంత్రణ ఆపరేషన్ సిందూర్ ద్వారా బహిర్గతమవడం అమెరికాకు, ముఖ్యంగా ట్రంప్‌కు తీవ్ర ఆఘాతం కలిగించింది. ఈ ఆపరేషన్ ద్వారా అమెరికా రహస్య ఎజెండా బయటపడడం తో, భారత్ దాని విదేశాంగ విధానంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఈ సంఘటన భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో అమెరికా పాత్రను ప్రశ్నార్థకం చేసింది, ఫలితంగా ట్రంప్ భారత్‌పై కోపాన్ని మరింత పెంచింది. భారత్ పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపివేయడంలో తామే కీలక పాత్ర పోషించామని ట్రంప్ పదే పదే చెప్పుకుంటున్నారు. భారత్ ప్రధాని మోదీ ఈ విషయంలో మూడో దేశం జోక్యం లేదని పార్లమెంటులో స్పష్టం చేశారు.

ఈ ప్రకటన ట్రంప్ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసింది. భారత్ ఈ స్వతంత్ర ధోరణి, అమెరికా ఆధిపత్య ఆలోచనలకు వ్యతిరేకంగా ఉండటం ట్రంప్ కోపానికి మరో కారణంగా మారింది.అమెరికా వాణిజ్య ఒప్పందాల్లో తన షరతులను రుద్దేందుకు ప్రయత్నించినప్పటికీ, భారత్ తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడంలో దృఢంగా ఉంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ భారత ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ విధించారు.

అయితే, భారత్ ఈ ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పరస్పర ప్రయోజనాల ఆధారంగా మాత్రమే ఒప్పందాలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ ధోరణి ట్రంప్‌కు మరింత కోపం తెప్పించింది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనేసామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.

# 19నుంచి పీ4..!

**తిరుపతి,తెలంగాణ దిశ :** ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఆగస్ట్ 19 నుంచి ఏపీలో పీ-4 కార్యక్రమం అమలు కానుంది. ఈ విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పీ-4 కార్యక్రమం కింద ఇప్పటికే మార్గదర్శులు, బంగారు కుటుంబాల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఇప్పటి వరకూ సుమారుగా లక్ష మంది మార్గదర్శులను, 9 లక్షల 37 వేల బంగారు కుటుంబాలను ఏపీ ప్రభుత్వం గుర్తించింది. అయితే మార్గదర్శుల ఎంపికలో బలవంతం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆగస్ట్ 19 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కార్యక్రమం అమల్లోకి రానుంది. ఆగస్ట్ 19నుంచి పీ-4 కార్యక్రమం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పీ-4కార్యక్రమం అమలుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయం వేదికగా జరిగిన సమీక్షా సమావేశంలో సీఎంతో పాటుగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభు త్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అలాగే మార్గదర్శుల ఎంపికలో వ్యతిరేకత రాకుండా చూడాలని చంద్రబాబు సూచించారు.మరోవైపు పీ-4 కార్యక్రమం కింద సంపన్న వర్గాలలోని తొలి 10 శాతం మంది.. అట్టడుగున ఉన్న 20 శాతం వర్గాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడటమే దీని ముఖ్య ఉద్దేశం. దత్తత తీసుకునే వారిని మార్గదర్శులు అని.. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పేర్కొంటారు. అయితే మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. మార్గదర్శులుగా మారాలని ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అధికారులను ఆదేశించారు. మంచి పనులను అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నిస్తారని.. ప్రజలలో వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. అప్పట్లో జన్మభూమి, శ్రమదానం చేపట్టిన సమయంలోనూ ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్నట్లు చంద్రబాబు గుర్తు చేశారు.మరోవైపు బంగారు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. బంగారు కుటుంబాలకు యథాతథంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుతుందని.. అలాగే పీ-4 కార్యక్రమం కింద అదనపు సాయం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాలను ఎంపిక చేసినట్లు చంద్రబాబు తెలిపారు.

# మద్యంతోనే పథకాలు గట్టెక్కాలి

### కొత్త మద్యం విధానంతో అధిక ఆదాయంపై దృష్టి


**అమరావతి,తెలంగాణ దిశ :** సూపర్ సిక్స్ అమలు కావాలంటే మద్యం బాగా అ మ్మాలి. మద్యంతో ఆదాయం పెరగాలి. ఆదాయ వనరులు పెంచు కోవాలి. జగన్ ఏకంగా నకిలీ మద్యంతో ఆదాయాన్ని పెంచుకున్నా రు. ఈ క్రమంలో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీకి పచ్చజెండా ఊపింది. జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్ట రుకు రూ.50-రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100- రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకా ణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బార్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి. బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధా రిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉంటుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉంటుందని చెబుతున్నారు.మద్యం బార్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీకి రూపకల్పన చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో 2022-25 మధ్య అమలైన మద్యం బార్‌ల పాలసీ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం బార్‌ల పాలసీ అమలుకు గ్రీన్‌సిగ్నల్ పడింది. ముందస్తుగా ఈ పాలసీ అమలుకు రాష్ట్రంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఆ ఉపసంఘం ఇచ్చిన అధ్యయన నివేదిక ఆధారంగా కొత్త బార్ల పాలసీ అమలుకు శ్రీకారం చుట్టనుంది.ఈ పాలసీలో భాగంగా గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించ నున్నారు. కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకాణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వరలో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది.దీంతో ఆదాయం ఆశాజన కం గా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడ నట్టు వదిలేస్తున్నా.. ఆదాయం మెరుగుపడ డం లేదు.బార్‌ల లైసె న్స్‌ల మాదిరిగానే పర్మిట్ రూంలకు ఈ సెప్టెంబరు నుంచి అనుమతులిచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లాల్లో2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. మద్యం షాపుల తరహా లోనే బార్లకు లాటరీ తీయాలని ప్రభుత్వం యోచిస్తోంది. జగన్ హ యాంలో వేలం విధానంలో రెండేళ్ల పరిమితికి జారీ చేసిన లైసెన్స్‌లనుగడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త బార్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. లైసెన్స్ ఫీజుల నిమిత్తం రెండు ప్రతిపాదనలను ఎక్సైజ్ శాఖ సిద్ధం చేసింది. నగర పంచాయతీల్లో రూ.35లక్షలు, మునిసిపాలిటీ-ల్లో రూ.40లక్షలు, నగరపాలక సం స్థల పరిధిలో రూ.45 లక్షలు మొదలు ప్రతిపాదన కాగా.. వరుసగా రూ.55 లక్షలు, రూ.65 లక్షలు, రూ.75 లక్షలు రెండో ప్రతిపాదనగా ప్రభుత్వం ముందుంచింది. అయితే ఖచ్చితంగా ఒక్కొక్క బారుకు నాలుగు దరఖాస్తులు పడాల్సిందేనన్న నిబంధన ఉంది. ప్రభుత్వం మొదటి ప్రతి పాదనకు మొగ్గు చూపుతుండగా ఆదాయం తగ్గుతుండడంతో ఏంచేయాలో ప్రశ్నార్థకంగా మారింది.

# ఆవరిస్తున్న క్యుములో నింబస్

### భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరి ంచింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సా యంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నా యి. మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# గేమ్ ఛేంజర్ గా సూపర్ సిక్స్




**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆయన అభివృద్ధి జపమే చేస్తారు. సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేయలేరు. సాధ్యం కాని హామీలిచ్చారు. బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ అంటూ గగ్గోలు పెట్టింది అపోజిషన్. కానీ ఫస్ట్ టైమ్ టీడీపీ హిస్టరీలోనే కాదు..సీఎంగా చంద్రబాబు ట్రాక్ రికార్డులోనూ..ఈసారి సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు. పలానా స్కీమ్ అమలు అంత ఈజీ కాదు. ఏం చేసినా ఇంప్లిమెంట్ చేయలేరన్న భావించిన పథకాలను కూడా ఒక్కొక్కటి ఇచ్చుకుంటూ పోతున్నారు చంద్రబాబు. చంద్రబాబు అంటే ఓన్లీ డెవలప్‌మెంట్ మాత్రమేనని ఉండే ట్యాగ్‌లైన్‌ను మార్చేస్తున్నారు. ఆడా ఉంటా..ఈడా ఉంటా అన్నట్లుగా ఇటు అభివృద్ధి..అటు సంక్షేమం రెండూ చేస్తా అంటున్నారు. రెండింటిని బ్యాలెన్స్ చేస్తానని చేతలతో ప్రూవ్ చేస్తున్నారు సీఎం చంద్రబాబు. అపోజిషన్ విమర్శలకు అమలుతోనే సమాధానం చెబుతూ వస్తున్నారు.అస్సలు అమలు చేయలేరు. సాధ్యం కాదు. ఖజానా ఖాళీగా ఉంది. ఈ స్కీమ్ అమలు చేయాలంటే అన్ని కోట్లు కావాలి. ఆ స్కీమ్ ఇంప్లిమెంట్ చేయాలంటే ప్రభుత్వ ఆస్తులు అమ్మినా సరిపోవు అంటూ. ఎక్కడా లేని లెక్కలన్నీ వేసింది అపోజిషన్. పైగా బాబు అంటే అభివృద్ధి పేరుతో కాలం వెళ్లదీస్తారు తప్ప. సంక్షేమం జోలికి వెళ్లరని..పేదోడికి సాయం చేయడం ఆయన డిక్షనరీలోనే లేదని గా యిగత్తర లేపింది వైసీపీ. కానీ తనకంటూ ఓ స్టైల్ ఉందని.. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే తన స్పెషాలిటీ అంటూ సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు.టీడీపీ హిస్టరీలోనే అతి పెద్ద సంక్షేమ పథకం తల్లికి వందనం స్కీమ్‌తో ప్రతి ఇంటికి చేరువైంది కూటమి సర్కార్. ఆ తర్వాత అమలు సాధ్యం కాదని..రైతులకు సాయం చేయలేరని నమ్ముకున్న వైసీపీకి మరోసారి షాక్ ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఏకంగా అన్నదాత సుఖీభవ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసి రైతు రాజ్యంగా చెప్పుకుంటున్నారు. అధికారంలో వచ్చిన తొలినాళ్లలోనే పెన్షన్‌ను 4వేలకు పెంచి ప్రతీ నెల ఫస్టనే ఇస్తున్నారు.ఈ మూడు స్కీమ్స్ విషయంలో అపోజిషన్‌తో పాటు అందరి అంచనాలను చంద్రబాబు తలకిందులు చేశారనే చెప్పాలి. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇచ్చి పేదలకు దగ్గరైంది కూటమి సర్కార్. ఇక తల్లికి వందనమే తమ ఆయుధమనుకున్న వైసీపీకి..ఆ స్కీమ్ ఇంప్లిమెంట్‌తో తన థర్టీ ఇయర్స్ ఎక్స్‌పీరియన్స్ ఏంటో చూపించారు చంద్రబాబు. నీకు పదిహేను..నీకు పదిహేను..

నీకు పదిహేను..అంటూ వైసీపీ అధినేతతో సహా ఆ పార్టీ నేతలు చేసిన విమర్శలకు ఆన్సర్ ఇచ్చేసింది కూటమి సర్కార్. ట్రోలింగ్స్‌కు, అపోజిషన్ అటాక్‌కు అసలు సిసలు సమాధానం స్కీమ్ అమలుతోనే ఇచ్చినట్లు అయింది.అయితే సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేయరు, ఆయనకు ఆ ట్రాక్ రికార్డు అన్నది లేదంటూ విపక్ష వైసీపీ పదే పదే చేసిన విమర్శలకు సరైన బదులునే చంద్రబాబు ఇచ్చారని అంటున్నారు. దేశంలోనే ఎక్కడా ఎవరూ చేయని విధంగా ఆ మాటకు వస్తే టీడీపీ చరిత్రనే తిరగరాసే లా పెద్ద పెద్ద స్కీమ్‌లను ఇంప్లిమెంట్ చేసి చూపిస్తున్నారని అంటు న్నారు మామూలుగా అయితే అధికార పక్షం హామీలు అమలు చేయకపోతేనే అపోజిషన్‌కు అస్త్రంగా మారే అవకాశం ఉంటుంది. అలా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తమకు ఈజీగా దొరికిపోతారను కున్న వైసీపీకి ఒక్కో స్కీమ్ ఇంప్లిమెంట్‌తో ఝలక్ ఇస్తున్నారు చంద్రబాబు. అభివృద్ధికే బాబు అంబాసిడర్ అని అనుకునే వారికి సంక్షేమానికి కూడా తాను అసలైన చిరునామా అని అనిపించుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది.ప్రతిపక్షానికి ఎజెండా లేకుండా.. అస్త్రాలన్నింటినీ లాగేసుకుంటున్నారు చంద్రబాబు.

దీంతో వైసీపీ కూడా రూట్ మార్చిందంటున్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వం పథకాలు ఇవ్వడం లేదన్న విమర్శల కంటే..తమ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని..రాజకీయంగా వేధిస్తున్నారని .రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయని వైసీపీ కొత్త రాగం అందుకుందన్న టాక్ వినిపిస్తోంది.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ స్కీమ్‌ల అమలుతోకూటమి సర్కార్‌పై పాజిటివ్ టాక్ పెరుగుతుందనే చెప్పొచ్చు. అసలు ఇవ్వరన్న ప్రచారం నుంచి ఇస్తారన్న ప్రచారం దాకా..ఇచ్చేవరకు తీసుకొచ్చిన పథకాలు..

ప్రతీ ఇంటికి చేరుతున్నాయంటున్నారు. దీంతో వైసీపీ మరో దారిలో కూటమిని పబ్లిక్‌లో నెగెటివ్ చేసే స్కెచ్ వేసిందన్న టాక్ నడుస్తోంది. అయితే చంద్రబాబు మాత్రం సంక్షేమానికి ఇస్తున్న ప్రయారిటీ చూస్తుంటే..ఇదో పెద్ద ప్లానే వేశారన్న చర్చ అయితే నడుస్తోంది. స్కీమ్‌ల విషయంలో జనం నుంచి వ్యతిరేకత రాకముందే ఓ పథకాన్ని అమలు చేసుకుంటూ పోతున్నారు.

ఇక చంద్రబాబుకు ఆల్రెడీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్న పేరు ఉండే ఉంది. అటు అభివృద్ధి, అటు సంక్షేమం రెండూ బ్యాలెన్స్ చేస్తుండటం తో..ఇప్పుడున్న పరిస్థితుల్లో కూటమి హవాకు ఢోకా ఉండకపోవచ్చన్న టాక్ వినిపిస్తోంది. అయితే వైసీపీ మాత్రం స్కీమ్‌ల ఇంప్లిమెంట్‌లో లూప్‌హోల్స్ వెతికే పనిలో పడింది


# సినిమా..

## కబీర్ సింగ్ ను గుర్తుచేస్తున్న సైయారా



బాలీవుడ్ రొమాంటిక్ డ్రామా 'సైయారా' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం వైపునకు దూసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. జూలై 18న రిలీజైన ఈ సినిమా, ఓపెనింగ్ రోజు పెద్దగా వసూళ్లు సాధించలేదు. అయితే మౌత్ టాక్ వల్ల వీకెండ్ అయిన పుంజుకుంది. రెండో రోజు ఆక్యుపెన్సీ పెరిగింది. దీంతో మల్టీప్లెక్స్ లు ఫుల్ అవుకున్నాయి. తొలి రోజుతో పోలిస్తే, రెండో రోజు కలెక్షన్లు 15- 20 శాతం పెరిగిటన్లు తెలుస్తోంది. దీంతో శనివారం రోజే రూ.24 కోట్ల నెట్ వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఓపెనింగ్ డే కు రెండో రోజుకు స్పందన పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ. దీంతో ఓవరాల్ గా సినిమాకు స్పందన పెరగడంతో థియేటర్ల సంఖ్య కూడా పెంచాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ తోపాటు నార్త్ లో యూపీ, బీహార్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లో అయిత ఓపెనింగ్ రోజు కూడా డీసెంట్ కలెక్షన్లు వచ్చాయి. మరీ ముఖ్యంగా ఢిల్లీ, యూపీ సర్క్యూట్ లలో సైయారా కు విశేష ఆదరణ దక్కుతోంది. అక్కడ ఇది బ్లాక్ బస్టర్ సినిమాలు ఛావా, సికిందర్, హౌస్ ఫుల్ 3 చిత్రాలను దాటేసింది. దీంతో నార్త్ లో ఈ సినిమా నిలకడగా వసూళ్లు సాధిస్తుందని ట్రేడ్ వర్గాల అంచనా. అయితే ఇదంతా చూస్తుంటే గతంలో బాలీవుడ్ బ్లాక్ బస్టర్ కబీర్ సింగ్ ట్రెండ్ ను సైయారా ఫాలో అవుతున్నట్లు అనిపిస్తోంది. కబీర్ సింగ్ ఏ సర్టిఫికేట్ సినిమా కావడంతో కొన్ని పరిమితులతోనే రిలీజ్ అయ్యింది. ఆ తర్వాత హిట్ టాక్ తో మెల్లిగా పికప్ అయ్యింది. అలా కబీర్ సింగ్ భారీ విజయం దక్కించుకుంది. తంఢ్రి ఇప్పుడు సైయారా విషయంలోనూ ఇదే జరిగేలా కనిపిస్తుంది. ఓపెనింగ్ డే అంతంత మాత్రం ఉన్న కలెక్షన్లు, రెండో రోజు పెరిగాయి. ఇక మూడోరోజు ఆదివారం కావడంతో వసూళ్లు ఇంకా పెరిగే ఛాన్స్ ఉంది. పైగా కబీర్ సింగ్ ఏ సర్టిఫికెట్, కానీ సైయారా ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను కూడా ఆకర్షిస్తుంది. ఒకవేళ బాక్సాఫీస్ వద్ద ఇదే జోరు కొనసాగితే సైయారా 2025లో బాలీవుడ్ లో సూపర్ హిట్ సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని ట్రేడ్ పండింతులు చెబుతున్న మాట!

## లిప్ లాక్ సన్నివేశాలపై నిధి అగర్వాల్ క్రేజీ కామెంట్స్




కొన్ని నెలల క్రితం హీరో చిత్రంతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నిధి అగర్వాల్, తాజాగా పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరిహర వీరమల్లు' చిత్రం చేసిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో తెలుగు సినిమా ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమైంది. 2022 తర్వాత నిధి నటించిన తొలి తెలుగు సినిమా హరిహర వీరమల్లు సినిమా కావడం విశేషం. ఈ సినిమాను ఏఎం రత్నం భారీ బడ్జెట్‌తో నిర్మించగా, క్రిష్ జాగర్లమూడి & జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. జూలై 24న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. నిధి అగర్వాల్ ఈ సినిమా కోసం ఐదేళ్లు వేచిచూసింది. ప్రస్తుతం ప్రమోషన్ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొంటోంది. ఈ చిత్రంలో తన పాత్రకు న్యాయం చేయడానికి ఆమె భరతనాట్యం, గుర్రపు స్వారీ వంటి ప్రత్యేక శిక్షణలు తీసుకుంది. సినిమాలో ఒక ముఖ్యమైన సన్నివేశం భరతనాట్య నేపథ్యంతో ఉంటుందని, అలాగే తన పాత్రలో ఊహించని ట్విస్ట్ ఉందని నిధి వెల్లడించింది. మాస్ హీరోయిన్ కావాలని ఉంది కానీ నా హద్దులు నాకు తెలుసు అంటూ నిధి ఓ స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ, తనకు మాస్ హీరోయిన్‌గా గుర్తింపు రావాలని ఉందని చెప్పింది. అయితే యాంకర్ అడిగిన ప్రశ్నకు ఆమె సూటిగా సమాధానం ఇచ్చింది.మాస్ ఇమేజ్ రావాలంటే బికినీ, లిప్‌లాక్, ఇంటిమేట్ సన్నివేశాలుచేయాల్సి ఉంటుందికదా?" అని అడగ్గా, దానికి నిధి స్పందిస్తూ.. అలాంటివి నేను చేయను. నా హద్దులు నాకు తెలుసు. నేను తల్లిదండ్రులతో కలిసి చూడలేని సన్నివేశాల్లో నటించను. అలాంటి సన్నివేశాలు చేయకపోయినా మాస్ హీరోయిన్ అవ్వొచ్చు. కష్టపడి పనిచేస్తాను, మంచి కథలు ఎంచుకోవడానికి ప్రయత్నిస్తాను అని పేర్కొంది. నిధి అగర్వాల్ 'హరిహర వీరమల్లు' కోసం ఎంతగా కష్టపడిందో సినిమా చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా ద్వారా ఆమె నటనకు, డెడికేషన్‌కి మరోసారి మంచి గుర్తింపు రానుంది అనే ఆశ అభిమానుల్లో ఉంది. ఈ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ నేడు అట్టహాసంగా జరగనుంది. అలానే ఉదయం 10గం.లకి ప్రెస్ మీట్ కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్టు సమాచారం. మరి ఈ ప్రెస్ మీట్‌కి పవన్ కళ్యాణ్ హాజరు అవుతాడా,లేదా అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అయింది.

## స్టన్నింగ్ లుక్‌లో రామ్ చరణ్..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది అనే సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత ఆయన నటించిన గేమ్ ఛేంజర్ చిత్రం బాక్సాఫీస్ దగ్గర నిరాశపరిచింది. దీంతో ఇప్పుడు పెద్ది కోసం బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నారు. "ఉప్పెన" సినిమాతో భారీ హిట్ అందుకున్న డైరెక్టర్ బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ సినిమా, ఒక స్పోర్ట్స్ మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియో, పోస్టర్లు మెగా అభిమానుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. రామ్ చరణ్ మాస్ లుక్, పవర్‌ఫుల్ ప్రెజెన్స్ చూసిన తర్వాత సినిమా మీద హైప్ మరింత పెరిగిపోయింది. ఈ చిత్రం కోసం రామ్ చరణ్ బాడీ లాంగ్వేజ్, ఫిజిక్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా ఆయన ట్రైనింగ్ సమయంలో తీసిన ఫోటోను షేర్ చేస్తూ, Changeover for #PEDDI అంటూ క్యాప్షన్ ఇచ్చారు.ఆ ఫోటోలో చరణ్ గుబురు గడ్డం, రఫ్ హెయిర్‌స్టైల్, సిక్స్ ప్యాక్ బాడీతో హాలీవుడ్ హీరో మాదిరి కనిపించారు. ఈ లుక్ చూసిన అభిమానులు "ఇది ఊర మాస్ అంతే!", "పెద్ది బాక్సాఫీస్‌ను బద్దలు కొడుతుంది" అంటూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అలాగే చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించడం మరో హైలైట్. బుచ్చిబాబు డైరెక్షన్, చరణ్ మాస్ పవర్, రెహమాన్ మ్యూజిక్.. ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు నెలకొనేలా చేశాయి. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2025లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.'పెద్ది' నుంచి రాబోయే రోజుల్లో మరిన్ని అప్డేట్స్, ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్‌లు అభిమానుల్ని కట్టిపడేస్తాయని చెప్పొచ్చు. 'పెద్ది' కోసం రామ్ చరణ్ ట్రాన్స్ఫర్మేషన్, మేకోవర్ అభిమానుల్లో అంచనాలను అమాంతం పెంచేశాయి. ఈ సినిమా మెగా హీరో కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందా? అనే ఉత్కంఠ ఇప్పుడు ఫ్యాన్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది.

## వంకాయలను తేలిగ్గా తీసుకుంటే ఎన్నో లాభాలను కోల్పోతారు..!



వంకాయలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇందులో అనేక రకాలు ఉంటాయి. పర్పుల్, తెలుపు,గ్రీన్ కలర్‌ల లో వంకాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. వంకాయలతో ఏ కూర చేసినా సరే ఎంతో రుచిగా ఉంటుంది. వంకాయలతో పచ్చడి, టమాటా కూర, వేపుడు ఎక్కువగా చేస్తుంటారు. వంకాయల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల వంకాయలను తినడం వల్ల సుమారుగా 17.8 గ్రాముల పిండి పదార్థాలు లభిస్తాయి. ప్రోటీన్లు 8 గ్రాములు, శాచురేటెడ్ కొవ్వులు 5.2 గ్రాములు, ఫైబర్ 4.9 గ్రాములు, కొవ్వు 27.5 గ్రాములు, కొలెస్ట్రాల్ 16 మిల్లీగ్రాములు, చక్కెరలు 11.4 గ్రాములు, ఐరన్ 6 మిల్లీగ్రాములు లభిస్తాయి.

విటమిన్ ఎ అధికం..: వంకాయలను తింటే విటమిన్ ఎ అధికంగా లభిస్తుంది. అలాగే క్యాల్షియం, సోడియం, పొటాషియం కూడా అధిక మొత్తంలో పొందవచ్చు. ప్లీహం వాపులకు గురైన వారు వంకాయలను తింటే ఎంతో ఫలితం ఉంటుంది. పచ్చి వంకాయ పేస్టుకి చక్కెర కలిపి ఉదయం తినాలి. దీంతో కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. వంకాయ, టమాటా కలిపి తింటే అజీర్తి తగ్గుతుంది. ఆకలి పెరుగుతుంది. వంకాయను తినడం వల్ల గ్యాస్, అసిడిటీ, కఫం వంటి సమస్యలు తగ్గుతాయి. వంకాయను ఉడకబెట్టి తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం కాస్త తింటే నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమితో బాధపడేవారికి ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది.

సూప్ కూడా తాగవచ్చు..: వంకాయ సూప్‌ను కూడా తయారు చేసి తీసుకోవచ్చు. ఇందులో ఇంగువ, వెల్లుల్లి వేస్తే ఎంతో రుచిగా ఉంటుంది. ఈ సూప్‌ను తాగితే కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. షుగర్ ఉన్నవారు వంకాయలను తింటే డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. వంకాయల్లో ఉండే ఫైబర్ షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. కొన్ని ఆఫ్రికా దేశాల వారు వంకాయలను ఫిట్స్ తగ్గించేందుకు వాడుతారు. వంకాయల నుంచి రసం తీసి తయారు చేసిన ఆయింట్ మెంట్లు, టించర్లు పైల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. వంకాయలను పేదవారి ప్రోటీన్ ఫుడ్‌గా చెప్పవచ్చు. వంకాయలను తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి.

వీరు తినకూడదు..: అల్సర్ సమస్య ఉన్నవారు వంకాయలను తినకూడదు. గర్భిణీలు వంకాయలను తినడం మంచిది కాదు. తింటే అలర్జీలు వచ్చే ప్రమాదం ఉంటుంది. కొందరికి వంకాయ పడదు. దీన్ని తిన్న వెంటనేఅలర్జీలు వచ్చి శరీరందురద పెట్టే అవకాశం ఉంది. చర్మ వ్యాధులు ఉన్నవారు కూడా వంకాయలకు దూరంగా ఉండాలి. వంకాయలను తినడం వల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలిగే మాటవాస్తవమే అయిన ప్పటికీ ఆయా సమస్యలు ఉన్నవారు మాత్రం వీటికి దూరంగా ఉండాలి. అలాగే ఆపరేషన్ చేయించుకోబోతున్న వారు, చేయించుకున్నవారు కూడా వంకాయలను తినకూడదు. గుండె జబ్బులు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మాత్రమే వంకాయలను తినాలి. వంకాయలను అతిగా తింటే వాతం చేస్తుంది. కాబట్టి వీటిని మోతాదులోనే తినాలి.

## ఈ వయసులోనూ ఇంతందమా..!




సినిమాలు చూసేవారికి శైలజ ప్రియ పరిచయమే. ఎన్నో సినిమాల్లో అక్కగా, వదినగా, పిన్నిగా, అమ్మగా నటించి తన అద్భుతమైన నటనతో ప్రేక్షకుల్ని మెప్పించారు ప్రియ. 1997లో వెండితెరకు పరిచమైన శైలజ ప్రియ ఆ తర్వాత సినిమాలు, సీరియల్స్ లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రియ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తన అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఉంటారు. ప్రియ అందానికి ఫిదా అవని వారుండరు. దానికి తోడు ఆమె ఎంతో మంచి నటి కూడా. అందుకే ఆమె ఎప్పుడూ చేతి నిండా అవకాశాలతో బిజీగా ఉంటారు. కేవలం ప్రియ యాక్టింగ్‌కే కాకుండా, ఆమె అందానికి కూడా ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. ప్రస్తుతం ఆమె వయసు 47.

ఈ వయసులో కూడా ప్రియ చాలా అందంగా, హీరోయిన్ కు ఏ మాత్రం తీసిపోని విధంగా ఉన్నారు. తాజాగా ప్రియ వెకేషన్ కు వెళ్లి దానికి సంబంధించిన కొన్ని ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ ఫోటోల్లో ప్రియ మరింత అందంగా కనిపిస్తున్నారు. మామూలుగా ప్రియ కాస్త బొద్దుగానే ఉంటారు. ఆమె హైట్ కు తగ్గ పర్సనాలిటీతో ఉండే ప్రియ రీసెంట్ గా షేర్ చేసిన ఫోటోల్లో చాలా స్లిమ్ గా మారినట్టు కనిపించారు. స్లిమ్ గా అవడమే కాకుండా ప్రియ ఈ ఫోటోల్లో మరింత అందంగా కూడా కనిపించారు. ఈ ఫోటోలను చూసి వయసు కేవలం నెంబర్ మాత్రమే అని ప్రూవ్ చేశారంటూ కామెంట్స్ చేస్తూ, ఆమె షేర్ చేసిన న్యూ లుక్ కు సంబంధించిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. సినిమాలు, సీరియల్స్ ద్వారా మంచి క్రేజ్ అందుకున్న ప్రియ, బిగ్ బాస్ తెలుగు సీజన్5 లో కనిపించి అందరినీ తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ఈ వయసులో ప్రియ ఇంత స్లిమ్ గా మారడాన్ని చూసి అందరూ షాకవుతున్నారు.

## యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగండి..



యాలకులనిమనం ఎంతో పూర్వకాలంనుంచే వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. యాలకులను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎక్కువగా మసాలా వంటల్లో యాలకులను వేస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం యాలకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనల్నిఆరోగ్యంగాఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. యాలకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక యాలకులను రోజూ తింటుంటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. రోజూ భోజనం చేసిన అనంతరం రెండు పూటలా ఒక యాలక్కాయను తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ క్రియ సాఫీగా జరుగుతుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడదు. కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్దకం కూడా తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది.యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగితే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకులు పోతాయి. శ్వాస సరిగ్గా ఆడుతుంది. యాలకుల్లో ఒత్తిడిని తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. యాలకులను రోజూ తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుం టారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215